WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 48
బుధవారం
23.10. 2024



# ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత

# ఎన్ఐసీకి..

## మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత

- పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు
- ఈనెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు
- 25న సెక్రెటేరియట్ లో జాయింట్ మీటింగ్

"ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ)కి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిం ది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావా దేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహిం చాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది.



**హైదరాబాద్, అక్టోబర్ 22 :** బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చిం ది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్‌లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్‌లైన్‌లోనే వసూలవుతున్నాయి.

# కారుతో గుద్ది.. కత్తితో పొడిచి..

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడి దారుణ హత్య

- పక్కా ప్లానింగ్ తోనే మర్డర్
- పోలీసుల అదుపులో హంతకుడు
- చంపుతానని ముందే హెచ్చరిక
- పోలీసుల వైఫల్యమే కారణ'మంట'.!
- హంతకుడిపై దాదాపు 20 కేసులు
- పోలీసుల రికార్డులో రౌడీ షీటర్ గా గుర్తింపు
- జగిత్యాలలో 'రాజకీయ ప్రకంపనలు'



**జగిత్యాల అక్టోబర్ 22 :** జగిత్యాల జిల్లాలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు దారుణహత్యకు గురైన సంఘటన మంగళవారం సంచలనం సృష్టించింది. జగిత్యాల జిల్లా రూరల్ మండలం జాబితాపూర్‌లో మంగళవారం ఉదయం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రధాన అనుచరుడు, మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డి (58) దారుణ హత్యకు గురయ్యాడు. జాబితాపూర్ గ్రామానికే చెందిన సంతోష్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళుతున్న గంగారెడ్డిని వేగంగా వచ్చి కారుతో ఢీకొట్టాడు. కిందపడిన గంగారెడ్డి తేరుకునే లోపే.. హంతకుడు తాను వేసుకున్న పథకం ప్రకారం కత్తితో విచక్షణా రహితంగా పొడిచినట్లు స్థానికులు తెలిపారు. దీంతో తీవ్రంగా గాయపడ్డ గంగారెడ్డిని స్థానికులు మరో కారులో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణిం చినట్లు వెల్లడించారు.

మిగతా 2 లో

## జగిత్యాలలో భగ్గుమన్న రాజకీయ కక్షలు

### రోడ్డుపై బైఠాయించిన ఎంఎల్సీ జీవన్ రెడ్డి

2 లో..

- నీకో దండం..నీ పార్టీకో దండం అంటూ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- పీసీసీ అధ్యక్షుడు ఫోన్ చేసినా కట్ చేసిన జీవన్ రెడ్డి
- గంగారెడ్డి హంతకులను కఠినంగా శిక్షించాలి : ఎమ్మెల్యే డాక్టర్.సంజయ్ వీడియో
- హంతకుల వెనకున్న వారెంతటి వారైనా వదలం : ప్రభుత్వ విప్ అడ్లూరి
- హత్యా రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదు : పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్

## ఉక్రెయిన్ సమస్యకు త్వరగా పరిష్కారం

### పుతిన్‌తో భేటీలో మోడీ అభిప్రాయం



4 లో..



2 లో..

## బుల్‌డోజర్లుకు అడ్డంగా నిలబడతా

### బీఆర్ఎస్ నేతలవి తప్పుడు ఆరోపణలు

### అంబర్‌పేటలో పర్యటించిన ఎంపి రఘునందన్

## బీజేపీ ర్యాలీలో దుండగులు చేరారు

### వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

### ఎంపి ఈటెల రాజేందర్ హెచ్చరిక



**హైదరాబాద్, అక్టోబర్ 22 :** ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు చేరి రాళ్లు, చెప్పులు విసిరారు. పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుంది. ప్రతీకారం అనేది మా పార్టీలో ఉండదు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదం కానీ.. మతోన్మాదులను ప్రోత్సహిస్తోంది.కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో అనేక సందర్భాల్లో బాంబులు పేలాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు.

మిగతా 3 లో

## గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే రూ.1,11,11,111 రివార్డు

4 లో..



## కుల రాజకీయాలకు ప్రాధాన్యం పెరిగింది

### గెలవడంతో డబ్బులదే పెత్తనంగా మారింది

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య ఆవేదన



**విశాఖపట్టణం, అక్టోబర్ 22 :** మాజీ రాజ్యసభ సభ్యుడు యలమంచిలి శివాజీని ఆయన స్వగృహంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పరామర్శించారు. ఆంధ్ర ఉద్యమంలో ప్రజా ఉద్యమంలో యలమంచిలి శివాజీతో కలిసి పని చేశానని ఆయన తెలిపారు. సిద్ధాంతపర రాజకీయలు చేయకుండా కుల రాజకీయాలకు ప్రాముఖ్యత ఇస్తున్నారని.. రాజకీయాలకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారని

మిగతా 3 లో



## విద్యుత్ ఛార్జీల పెంపును తిరస్కరించండి

### ఈఆర్సీకి కేటీఆర్ బృందం వినతి

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు అనుమతి ఇవ్వాలంటూ విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు దాఖలు చేసిన ప్రతిపాదనలను తిరస్కరించాలని భారాస డిమాండ్ చేసింది. సోమవారం రాష్ట్ర జెన్‌కో బహుళ వార్షిక టారిఫ్ ప్రతిపాదనలపై తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్సీ)

మిగతా 2 లో

## బంగాళాఖాతంలో వాయుగుండంగా అల్పపీడనం

3 లో..

- తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం
- వంద కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



# కారుతో గుద్ది.. కత్తితో పొడిచి..

(మొదటిపేజీ తరువాయి)

గంగారెడ్డిని కిరాతకంగా హతమార్చడమే గాకుండా.. చివరగా కొని ఊపిరితో ఉండగానే రీల్స్ తీసుకుని.. వీడియోలు కూడా విడుదల చేసినట్టు సమాచారం.కాగా..ముందే అనుకున్న ప్రకారం గంగారెడ్డిని చంపినంక.. హంతకుడు కొద్దిదూరం వేగంగా నడుచుకుంటూ వెళ్ళి తన కోసం సిద్ధంగా ఉన్న మరో కారులో పరారయ్యారని తెలుస్తోంది.గంగారెడ్డిని ఢీ కొట్టడానికి వేగంగా వెళుతోన్న కారు దృశ్యం..హత్యానంతరం అంతే వేగంగా నడుచుకుంటూ వెళ్లిపోతున్నతని దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు కావడం విశేషం.

### పోలీసుల అదుపులో హంతకుడు

ఇదీ.. ప్లానులో భాగంగానే హత్యానంతరం హంతకుడు పోలీసులకు లొంగిపోయిన వైనం పై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ ముసుగు వేసుకుని హత్యా రాజకీయాలు చేస్తున్నారని తేటతెల్లమైందని ఆరోపించడం చర్చానీయాంశమైంది. ఇది ఒక రకంగా తననే చంపినట్టుగా భావిస్తున్నానని పేర్కొనడం రాజకీయ దుమారం రేపుతోంది.

### మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యేటోడు

జీవన్ రెడ్డికి కుడి భుజం లాంటి మారు



గంగారెడ్డి జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమకం కావాల్సిన సమయంలో అనూహ్యంగా దారుణహత్యకు గురికావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సొంత సోదరడుగా భావించే మారు గంగారెడ్డిని పక్కా ప్రణాళిక ప్రకారమే హత్యకు గురి కావడం పట్టణం ఒకసారి ఉలిక్కిపడేలా చేసింది. ముందుగా నిందితులు వేరే కార్ లో వచ్చి మృతుని కార్‌తో గుద్ది ఆపై విచక్షణ రహితంగా కత్తులతో దాడి చేసి హతమార్చి వేరే కారులో పరారయ్యారని స్థానికులు చెబుతున్నారు. ఇది నూటికి నూరు శాతం పోలీసుల వైఫల్యమే హత్యకు కారణమని.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అధికార పార్టీ పిల్లరసుంటి నేత కుడిభుజాన్నే నరికి చంపిన ఉదంతం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.

# పోలీస్ స్టేషన్లో హంతకుడు 'రీల్'.!?

- జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఏం జరుగుతోంది.?
- హత్య చేసిన అనంతరం లొంగిపోవటానికి వచ్చి 'రీల్సా'.??
- ఇది ఎంత 'డేర్' ఉంటే చేస్తాడని పోలీసులపై అనుమానం
- రూరల్ ఎస్ఐ పై జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం
- కలకలం రేపుతోన్న 'రీల్స్ వీడియో'

**జగిత్యాల, అక్టోబర్ 22 :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడిని హత మార్చి.. లొంగిపోవడానికొచ్చిన హంతకుడు 'దర్జా'గా .. ఏకంగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లోనే 'రీల్స్' చేసిన వీడియో ఒకటి చక్కర్లు కొడుతోంది. అసలూ.. జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏం జరుగుతుందన్నది తీవ్ర చర్చానీయాంశమైంది. కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్య కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరున్ని హత్యచేసిన నిందితుడు సంతోష్ హత్య చేసి పోలీస్ స్టేషన్ కి లొంగు పోవడానికి వచ్చిన సంతోష్ పోలీస్ స్టేషన్ 'రీల్' చేయడం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీస్ స్టేషన్లో ఇంత డేర్ గా నేరస్తుడు రీల్ చేశాడంటే దీనికి అర్థం ఏంటో ఉన్నత స్థాయి అధికారులు చెప్పాలన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కేసులో పోలీసుల తీరుపై జీవన్ రెడ్డి ఆగ్రహంగా ఉన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో రీల్ చేసిన వీడియో వ్యవహారం పోలీసుల పనితీరును ప్రశ్నార్థకం చేసింది. అంతకు ముందే చంపుతానని బెదిరించిన వ్యక్తిపై ఫిర్యాదు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని జీవన్ రెడ్డి పోలీసులను నిలదీశారు. జగిత్యాలలో కొన్ని సందర్భంలో ఎస్పీ దృష్టి కూడా తీసుకు వెళ్ళడం జరిగిందని వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీస్ స్టేషన్లో కేసులను నీరు కారుస్తూ.. పట్టించుకోకుండా క్రిమినల్స్ కే సపోర్ట్ ఇస్తున్నారని.. సామాన్యులకు న్యాయం జరగడం లేదని.. ఎన్నిసార్లు పోలీస్ స్టేషన్ కు వెళ్లిన బాధితులనే పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి తిప్పించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సరైన సమయంలో నేరస్తులపై పోలీసులు తగిన చర్యలు తీసుకుంటే ఇలాంటి హత్యలు ముందు ముందు జరగవేమోనన్న అభిప్రాయాలు కూడా వినిపించాయి.



### రూరల్ ఎస్ఐపై తీవ్ర విమర్శలు

పలుదఫాలుగా 100 డయల్ కాల్ చేసినా కూడా రూరల్ ఎస్ఐ స్పందించడని జీవన్ రెడ్డి పోలీసులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకుడు గంగారెడ్డి హత్య జగిత్యాలలో ఆందోళనకు దారి తీయగా..రౌడీ షీటర్ 20 కేసులు ఉన్న వ్యక్తి సంతోష్ చంపుతానని బెదిరిస్తే రూరల్ ఎస్సై కి ఫిర్యాదు చేసినా కూడా ఎందుకు పట్టించుకోలేదని జీవన్ రెడ్డి పోలీసులను నిలదీశారు. పోలీసులు సకాలంలో స్పందిస్తే ఈరోజు గంగారెడ్డి హత్య గురయ్యావాడ? అని ప్రశ్నించారు. రౌడీ షీటర్ గంజాయి మత్తు వల్లే గంగారెడ్డిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఎస్ఐ కాల్ డేటా తీయాలని డిమాండ్

ఎస్సై కాల్ డేటా తీస్తే రౌడీషీటర్ తో ఎన్నిసార్లు మాట్లాడరో తెలుస్తుందని జీవన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. పోలీసుల 'అక్రమ దందా'నే కాంగ్రెస్ ను హత్య చేస్తుందని ఆరోపించారు. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కాగా..ఉదయం 7 గంటలలోపే గంగారెడ్డిని హత్య చేసి.. బాజాప్త ఎలాంటి జంకూ-గొంకూ లేకుండా హ్యాపీ గా.. పోలీస్ స్టేషన్ ఆవరణలో రీల్స్ చేస్తుంటే.. ఆ రీల్స్‌ని షూట్ చేసిందెవరన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇవి పోలీసులే తీశారా ? లేక నిందితుడి మిత్రులు తీశారా.? అసలు పోలీసులు హత్యా స్థలానికి ఎందుకు వెళ్లలేదు.? ఆ టైంలో పోలీసులు ఎటెళ్లారు.? ఈ నిందితుడు స్టేషన్లో 'రీల్స్' చేసుకునేంత చనువెవ్వరిచ్చారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.!

# ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత ఎన్ఐసీకి..

(మొదటిపేజీ తరువాయి)

భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు అయినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్? భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూము లు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ఎన్ఐసీకి అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశానికి ప్రస్తుతం పోర్టల్ నిర్వహిస్తున్న టెర్రా




సీఐఎస్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో పాటు, నూతనంగా బాధ్యతలు నిర్వర్తించనున్న ఎన్ఐసీ అధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ అధికారులు హాజరు కావాలని పేర్కొన్నది. ఆ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నంబర్ 22లో ఈ జాయింట్ మీటింగ్ ఉంటుందని వివరించింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు పక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే పక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలి పోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# జగిత్యాలలో భగ్గుమన్న రాజకీయ కక్షలు

- రోడ్డుపై బైఠాయించిన ఎంఎల్సీ జీవన్ రెడ్డి
- కాంగ్రెస్ కార్యకర్తల రాస్తారోకో
- నీకో దండం..నీ పార్టీకో దండం అంటూ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- పీసీసీ అధ్యక్షుడు ఫోన్ చేసినా కట్ చేసిన జీవన్ రెడ్డి
- గంగారెడ్డి హంతకులను కఠినంగా శిక్షించాలి : ఎమ్మెల్యే సంజయ్ వీడియో
- హంతకుల వెనకున్న వారెంతటి వారైనా వదలం : ప్రభుత్వ విప్ అడ్లూరి
- హత్యా రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదు : పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్

**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలో ఒక్కసారిగా రాజకీయ కక్షలు భగ్గుమని మండాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు దారుణహత్యకు గురైన సంఘటన మంగళవారం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. తన కుడి భుజమసుంటి ప్రధాన అనుచరుడినే హతమార్చారంటే..అసలు ఏం జరుగుతోందీ రాష్ట్రంలో.? నువ్వూ వద్దూ..నీ పార్టీ వద్దూ..మా మానాన మమ్మల్నిలా వదిలేయండంటూ జీవన్ రెడ్డి ఎమోషనలై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసుల వైఫల్యం వల్లనే గంగారెడ్డి హత్య జరిగిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాత బస్టాండ్ చౌరస్తా వద్ద గ్రామస్తులతో కలిసి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజకీయ కక్షలతో జరిగిన హత్యగా ఆరోపించారు. అధికార పార్టీ కార్యకర్త హత్య జరగడం వెనుక ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ రాజ్యం నడుస్తోందా.? అధికార పార్టీ కాంగ్రెస్ రాజ్యం నడుస్తోందాని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పోలీసులపై మండిపడ్డారు.పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతుండడంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ రంగంలోకి దిగి అదుపులోకి తెచ్చారు.సొంతపార్టీలోనే నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు రక్షణ లేకపోతే ఇక పార్టీని కార్యకర్తలను ఏ విధంగా కాపాడుకుంటామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ఎస్పీ కలుగజేసుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేసినా పెద్దాయన వినకపోవడంతో బలవంతంగా నిరసనను విరమింపజేశారు. కాగా..గ్రామంలో నెలకొన్న రాజకీయ కక్షలే హత్యకి ప్రధాన కారణమని తెలుస్తోంది. కాంగ్రెస్ రాజ్యంలో కాంగ్రెస్ నాయకులకే రక్షణ కరువైందని మండిపడ్డారు. సొంత తమ్ముడసుంటోడినే కాపాడుకోలేకపోయిన.. ఇక నాకు ఈ చేతకాని పార్టీలో తాముండడం అవసరమా.? ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ తో హాట్ కామెంట్స్ చేసారు.'నీకో దండం..నీ పార్టీకో దండం.. కాంగ్రెస్ పార్టీనే మమ్మల్ని చంపేసింది.కష్టకాలంలో నిలబడి ఒంటరిగా చావుబతుకుల మధ్య ఉన్న పార్టీకి ఆక్సిజన్ ఇస్తే..పార్టీ ఇదీ నాకు ఇచ్చిన బహుమతి అని ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో అవమానాలు భరిస్తున్నా..'నంటూ జీవన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డినే హెూంమంత్రి గా ఉన్నా భద్రత కరువైనంక..ఇంకెవడికి చెప్పుకుంటాం.? అసలు రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా.? అంటూ జీవన్ రెడ్డి ప్రశ్నించారు.మీ పార్టీని నమ్ముకునే కంటే ఏదైనా 'ప్రైవేటు సంస్థ' పెట్టుకుని నమ్ముకున్న వాళ్ళందరిని కాపాడుకోవడం నయమనిపిస్తోందని ఆయన కళ్లనీళ్ల పర్యంతమయ్యారు.ప్రబభుత్వమంటే కేవలం అభివృద్ధి.. సంక్షేమమే కాదని..నైతిక విలువలు కూడా కలిగి ఉండాలని..అసలు మూలసిద్ధాంతాలనే నేతలు తుంగలో తొక్కితే ఇదిగో ఫలితాలు ఇలానే ఉంటాయని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. కాగా.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అధికారపార్టీ పిల్లరసుంటి నేత కుడిభుజాన్నే నరికి చంపిన ఉదంతం సంచలనం సృష్టిస్తోంది.

### కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కొనసాగాలి..!?

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఫోన్ చేసిన పీసీసీ చీఫ్



మహేష్ గౌడ్‌తో పార్టీలో ఎందుకు కొనసాగాలి.? దయచేసి నన్ను క్షమించాలి.! నేను పార్టీలో ఉండలేను అంటూ జీవన్ రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. నాలుగు దశాబ్దాల కష్టానికి మంచి బహుమతి ఇస్తున్నారని ఆవేదన చెందుతున్న సమయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ మాట్లాడుతుండగానే కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి ఫోన్ కట్ చేసి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కు ఇచ్చేశారు.ఈ హత్యోదంతం కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతోంది.

### హత్య వెనకున్న వారెంతటి వారైనా వదలం : ప్రభుత్వ విప్ అడ్లూరి

హత్య వెనుక ఎంత పెద్ద నాయకుడు ఉన్న విడిచి పెట్టే ప్రసక్తే లేదని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ హెచ్చరించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారి ప్రధాన అనుచరుడు, జాబితాపూర్ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారు గంగారెడ్డి గారు మంగళవారం రోజు ఉదయం హత్యకు గురై మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గంగారెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వారి అంతిమ యాత్ర దహన సంస్కారాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగారెడ్డి మృతి చాలా బాధాకరమని,వారి మృతి పార్టీకి తీరని లోటని,వారి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని,హత్య వెనుక ఎవ్వరూ ఉన్న,ఎంత పెద్ద నాయకుడు ఉన్న విడిచి పెట్టే ప్రసక్తే లేదని,హత్య చేసిన నిందితుడిని ఇప్పటికే పోలీసుల అదుపులోకి తీసుకున్నారని,అతని పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికీ జిల్లా ఎస్పీ మరియు పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగిందనీ తెలిపారు.

### హత్యా రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదు : పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్

జగిత్యాలలో కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నానని పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అన్నారు. దీనిపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.కుడి భుజమసుంటి నాయకులు గంగారెడ్డిని కోల్పోవడమంటే తట్టుకోలేని విషయమని..జీవన్ రెడ్డి ఈ సమయంలో ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు.

### గంగారెడ్డి హంతకులను కఠినంగా శిక్షించాలి - జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మారు గంగరెడ్డిని హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆదేశించారు. గంగారెడ్డి హత్యలో ప్రమేయం ఉన్న ఏ ఒక్కరినీ వదలొద్దని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎస్పీ అశోక్ కుమార్ ని కోరారు. హైదారాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే ఒక వీడియో సందేశం విడుదల చేస్తూ,శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహరించండని సూచిం చారు ఇంతవరకు ఇక్కడ హత్యా రాజకీయాలు లేవు. అలాంటి వాటిని ఉపేక్షించేది లేదని అన్నారు. ఏది ఏమైనా గంగారెడ్డి హత్యోదంతం జగిత్యాల జిల్లానే గాక రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలోనే 'రాజకీయ ప్రకంపనలు' సృష్టిస్తోంది.!

# బుల్‌డోజర్లుకు అడ్డంగా నిలబడతా

- బిఆర్ఎస్ నేతలవి తప్పడు ఆరోపణలు
- అంబర్‌పేటలో పర్యటించిన ఎంపి రఘునందన్

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** ప్రజలను తప్పుదోవ పట్టించి ఇబ్బందులకు గురి చేయడమే బీఆర్ఎస్ పార్టీ నాయకుల పని అని బిజెపి నేత, మెదక్ ఎంపి రఘునందన్ రావు ఆరోపించారు. అంబర్‌పేట మూసీ పరివాహక ప్రాంతంలో బీజేపీ నేతలతో కలిసి ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను హైడ్రాకు మద్దతు చేశానని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. హైడ్రా మూసీ పరివాహక ప్రాంతం ఒకటేనా అనే విషయాన్ని ముందుగా బీఆర్ఎస్ నేతలు చెప్పాలని కోరారు. మూసీ పరివాహక ప్రాంత బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది.. బుల్‌డోజర్‌కు తాము అడ్డంగా నిలబడతామని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో మూడు గంటలు కాదు ఆరు గంటలు ఉంటామని రఘునందన్ రావు తెలిపారు. గోల్నాక డివిజన్లోని మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు విశ్వాసం కల్పిస్తున్నాం.. ఎన్ని విభాగాల అధికారులు వచ్చి మార్కులు వేసిన మీకు అండగా నిలుస్తాం.. చివరి శ్వాస వరకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు పేద ప్రజలకు అండగా ఉంటారని రఘునందన్ పేర్కొన్నారు. రెండు రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను కలుస్తాం.. చివరి శ్వాస వరకు మీకు మేము అండగా ఉంటామని ఎంపీ రఘునందన్ చెప్పారు. రాజకీయాలపై మాట్లాడి బురదలు చల్లుకోవడం కాకుండా.. చాతనైతే పేద ప్రజలకు అండగా ఉందాం అని అన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపును తిరస్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహించింది.దీనికి పలు వర్గాల వారు హాజరై అభ్యంతరాలు, సూచనలు ఇచ్చారు. విచారణ ముగిసిన తరవాత మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, భారాస ఎమ్మెల్యేలు, ఇతర నేతలతో కలిసి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండలి కార్యాలయానికి వచ్చి ఈఆర్సీ ఛైర్మన్ శ్రీరంగారావుకు వినతిపత్రం అందజేశారు. అనేక వర్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తామంటూ చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలపై రూ.18,500 కోట్ల మేర వివిధ పేర్లతో ఛార్జీల భారాన్ని మోపేందుకు సిద్ధమైందని కేటీఆర్ ఆరోపించారు. ఈఆర్సీకి విద్యుత్ సంస్థలు సమర్పించిన 9 ప్రతిపాదనలను పక్కన పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇళ్లకు వినియోగించే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు స్థిరఛార్జీని రూ.10 నుంచి రూ.50కి పెంచాలని డిస్కంలు కోరాయన్నారు. దీంతోపాటు పరిశ్రమల కరెంటు ఛార్జీలను ఒకే కేటగిరీ కిందకు తేవాలంటూ చేసిన ప్రతిపాదనలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని, ఇప్పటికే ప్రభుత్వ అసంబద్ధ విధానాలతో పారిశ్రామిక ప్రగతి మందగించి అనేక రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి ఖర్చులు బాగా పెరిగాయని ట్రూఅప్ పేరుతో రూ.830 కోట్ల అదనపు వసూలు కోసం జెన్‌కో ఇచ్చిన ప్రతిపాదనలను ఎలా అనుమతిస్తారని ఈఆర్సీని విద్యుత్ రంగ నిపుణులు వేణుగోపాలరావు, తెలంగాణ పరిశ్రమల ప్రతినిధులు ప్రశ్నించారు. 2024-29 కాలానికి జెన్‌కో ప్రతిపాదించిన 'బహుళ వార్షిక టారిఫ్' ప్రతిపాదనలు కూడా ఎక్కువగా ఉన్నాయని పలువురు తెలిపారు. డిస్కంల ప్రతిపాదనలపై ఈ నెల 23న హైదరాబాద్‌లో, 24న నిజామాబాద్‌లో ఈఆర్సీ విచారణ జరపనుంది.



# కుల రాజకీయాలకు ప్రాధాన్యం పెరిగింది

(మొదటిపేజీ తరువాయి)

వెంకయ్యనాయుడు అన్నారు. శాసనసభకి రూ. 30 కోట్లు ఖర్చు చేస్తున్నారని.. తాను రాజకీయాల్లో ఉన్నపుడు ప్రజలే డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని ఆయన వెల్లడించారు. తనకు 500 రూపాయలు ఇచ్చి ఎన్నికల ఖర్చుకు వినియోగించండి అని ప్రజలే డబ్బులు ఇచ్చే వాళ్లని వెంకయ్య తెలిపారు. సిద్ధాంతపర రాజకీయాలు ఇప్పుడు ఉన్న సమాజంలో కరువు అయ్యాయన్నారు. నేటి యువత సిద్ధాంతపర రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. శాసనసభలో జరిగే విషయాలపై గ్రామాల్లో చర్చలు జరగడం లేదన్నారు. సోషల్ మీడియాలో కొంత మంచి కొంత చెడు జరుగుతుందని.. సమాచారాన్ని ఆయుధంగా వాడడం లేదన్నారు. ప్రసార సాధనాలకు, పత్రికలకు స్వేచ్ఛ నిజాయితీ ఉండాలని అన్నారు. అందుకే నేటి యువతకు అవగాహన చేయడానికే విద్యార్థులతో కాలేజీలకు వెళ్లి మాట్లాడుతున్నానని తెలిపారు. విలువలతో కూడిన రాజకీయాలు, శాసనసభలో మాట్లాడే భాషలో మార్పు రావాలన్నారు. బూతులు తిట్టే రాజకీయ నాయకులకు బూత్‌లోనే సమాధానం చెప్పాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.



# రోల్స్ రాయల్ రిజిస్ట్రేషన్ చేసిన రామ్‌చరణ్

- స్వయంగా ఆర్టీఏ కార్యాలయానికి చెర్రీ
- చెర్రీతో ఫోటోలు దిగిన స్టాఫ్, ప్రజలు

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసులో హీరో రామ్‌చరణ్ సందడి చేశారు. తాను ఇటీవల కొనుగోలు చేసిన రోల్స్ రాయ్స్ కారు రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీఏ ఆఫీస్‌కు రామ్‌చరణ్ వచ్చారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసు స్టాఫ్, అక్కడికి వచ్చిన వారు ఆయనతో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు. రోల్స్ రాయిస్ కంపెనీకి చెందిన ఈ కారు ధర ఏకంగా ఏడున్నర కోట్లు. ఇక ఆన్ రోడ్ ధర ఇంకా ఎక్కువ. రోల్స్ రాయిస్ స్పెక్ట్రాగా పిలువబడే ఈ కారు ఇండియాలో రెండవ కారు అని తెలుస్తోంది. రామ్ చరణ్ కారుకు ఆయన కోరుకున్న విధంగా టీజీ 09 సీ 2727 అనే నెంబర్‌ను అధికారులు కేటాయించారు. ఆ మధ్య చరణ్, ఉపాసన ముంబైలో జరుగుతున్న అనంత్ అంబానీ పెళ్లి వేడుకలకు వెళ్ళడానికి ఎయిర్ పోర్ట్ లో ఈ రోల్స్ రాయిస్ కారులో వెళ్లగా అక్కడ వీడియోలు వైరల్ గా మారాయి. రోల్స్ రాయిస్ కారు చరణ్ స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ రాగా ఉపాసన కూడా ఈ కారులో కూతురు క్లీంకారాతో కలిసి వచ్చింది. నిజానికి రోల్స్ రాయిస్ కంపెనీ ఈ కారుని జనవరిలో రిలీజ్ చేయగా అప్పుడే చరణ్ బుక్ చేయించగా అది జూలై నెలలో మధ్యనే డెలివరీ అయింది. ఇది దేశంలో రెండవ కారు కాగా హైదరాబాద్ లో ఈ కార్ ఫస్ట్ కస్టమర్ రామ్ చరణ్ కావడం గమనార్హం.

# బీజేపీ ర్యాలీలో దుండగులు చేరారు


(మొదటిపేజీ తరువాయి)



కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందని ఈటల అన్నారు. రాష్ట్రంలో ఆలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసం జరుగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ దాడుల వెనుక ఎవరున్నారో బయట పెట్టలేదని.. ఎవరు ఎందుకు దాడి చేశారో చెప్పలేదన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో దాడి చేసిన వారు పక్కనే హోటల్‌లో ఉన్నావారని స్థానికులు చెబుతు న్నారన్నారు. హిందువులు జరిపిన ర్యాలీలో బయటవారు కావాలని చేసిన పనికి భక్తులను చితకబాదారని మండిపడ్డారు. ప్రజలను కొట్టిన పోలీసులకే ప్రమోషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని.. దీంతో తమపై కూడా హత్యాయత్నం కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సమాజంలో శాంతిని కాంక్షిస్తోందని .. ప్రతీకారం తీర్చుకునే ప్రయత్నం చేయడంలేదని స్పష్టం చేశారు. సీఎంకు తమపై ఎందుకంత ద్వేశభావం కలిగి ఉన్నారని ప్రశ్నించారు. ఆలయాలపై దాడులు చేసిన వారిని పట్టుకోరంటూ మండిపడ్డారు. సీఎంలను మార్చేందుకు మతకలహాలు సృష్టించిన నీచ చరిత్ర కాంగ్రెస్ ది అంటూ విరుచుకుపడ్డారు. మర్రి చెన్నారెడ్డిని దించాలని మతకలహాలు సృష్టించారని.. వందల మంది శవాలపై రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు అనేక ప్రాంతాల్లో బాంబులు పేలాయని గుర్తుచేశారు. మోదీ ప్రధాని అయిన అనంతరం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని చెబుతూ ఇలాంటి ఘటనల పీక నొక్కారన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పిన పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని వదిలిపెట్టి.. శాంతియుత ర్యాలీ నిర్వహించిన తమపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రెచ్చగొట్టే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. ఎంఐఎం పార్టీ కోసం కాకుండా ప్రజాపాలనపై దృష్టి సారించాలని హితువుపలికారు. రక్తపాతాన్ని ఏ మత పెద్దలు ప్రోత్సహించరన్నారు. ఇప్పటికైనా తమపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నా రు. కేసీఆర్ హయాంలో హక్కులను కాలరాశా రని.. పోలీసులతో అణిచి వేస్తే అన్ని సమస్యలు పరిష్కారం కావని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు.

# వాయుగుండంగా అల్పపీడనం

- తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం
- వంద కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



**అమరావతి/హైదరాబాద్, అక్టోబర్ 22 :** ఈనెల 23,24వ తేదీల్లో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావంణశాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడనుందని వెల్లడించింది. రెండు రోజుల పాటు ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. తీరం వైపు వెళ్లే కొద్దీ తుఫాన్ మరింత బలపడనున్నట్లు అధికారులు తెలిపారు. తుఫాను తీరందాటే సమయంలో గంటకు 100-110 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. తూర్పుమధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం అక్టోబరు 24, 25న పూరీ, సాగర్ ద్వీపం మధ్య తీరం దాటే అవకాశం ఉందని ఈ ప్రభావంతో అనకాపల్లి విజయనగరం, మన్యం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అల్లూరి జిల్లాల్లోని కొన్ని చోట్ల భారీ వర్షాలు, మిగిలిన చోట్ల విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కూర్మనాథ్ తెలిపారు. అలాగే తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుందని.. పారాదీప్‌కు 700 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. పశ్చిమ వాయువ్య దిశగా కదిలి తూర్పు మధ్య బంగాళాఖాతంలో బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ 24వ తేదీ వరకు తీవ్ర తుఫానుగా మారుతుందని హెచ్చరించింది. అదే రోజు రాత్రి, 25న ఉదయం ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతమైన పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వస్తాయని.. గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. అలాగే, ఉపరితల ద్రోణి వాయుగుండం నుంచి దక్షిణ తమిళనాడు తీరం వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

# కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా?

## మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 22 :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి కేటీఆర్ చిన్న పిల్లల్లా మాట్లాడుతున్నారని... కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా అని ప్రశ్నించారు. సీఎం ఏం చేసినా దాన్ని చెడుగా కేటీఆర్, హరీష్ రావు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా కన్ఫ్యూజ్ క్రియేట్ చేస్తోందన్నారు. కేటీఆర్ బాయిలర్ కోడి. మేము నాటు కోడి. కేటీఆర్‌ను కేసీఆర్ నాజూగ్గా పెంచారు. అయ్య పేరుతో రేవంత్ రెడ్డి సీఎం కాలేదు. ఢక్కాముక్కీలు తిని రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. కేటీఆర్ రాజకీయం నేర్చుకోవాలంటే రేవంత్ రెడ్డి దగ్గరకి పోయి క్లాస్‌లు తీసుకోవాలని అంటూ హితవుపలికారు. దామగుండం 360 మీటర్ల ఎత్తు ఉండి.. అక్కడ నుంచి సిగ్నల్స్ పంపడానికి ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో పాటు అనేక సానుకూలతలు ఉండటంతో అక్కడ రాడార్ ఏర్పాటు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎత్తు ఉంది కాబట్టి మనం సేఫ్ అన్నారు. బీఆర్ఎస్ దండుపాళ్యం గ్యాంగ్‌లా తయారయ్యిందని విరుచుకుపడ్డారు. కేటీఆర్ నంబర్ వన్ బేవకూఫ్ అంటూ విమర్శించారు. ఈ దేశంలో రాష్ట్రపతి ఢిల్లీ తరువాత వచ్చి నివసించేది హైదరాబాద్ అన్నారు. దేశ రక్షణ కోసం కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సీఎం ఇంప్లిమెంట్ చేశారన్నారు. దామగుండంలో రాడార్‌కు జీవో ఇచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఒక్క సీటు రాకున్నా.. అసెంబ్లీలో ఓడించినా బుద్ధి రాలేదంటూ మండిపడ్డారు. కేంద్ర మంత్రులు సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి ఎంత నిధులు తెచ్చారని ప్రశ్నించారు.



# డిజిటల్ క్రాప్ సర్వేపేరుతో ఏఈఓలకు వేధింపులు

- సర్వేకు ఒప్పకోలేదని 150 మంది సస్పెన్షన్
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** డిజిటల్ క్రాప్ సర్వేపేరుతో ఏఈఓలను వేధించడం తగదని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సర్వేకు ఒప్పుకోలేదని 150 మంది ఏఈఓలను సస్పెండ్ చేయడం దారుణమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ ఒక ప్రకటనలో ఖండించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో పక్క రాష్ట్రాల్లో ఏజెన్సీలు, ఇతర శాఖల సహాయంతో కేంద్ర ఇచ్చే నిధుల ద్వారా సర్వే జరుగుతుంటే ఇక్కడ ఎందుకు ఏఈఓల నెత్తిన రుద్దుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు మేలు చేసేందుకు ఐదు వేల ఎకరాలకు ఒక ఏఈఓను నియమించాం. 1500 కొత్త ఏఈఓల పోస్టులను సృష్టించి 2,601 రైతు వేదికలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. తెలంగాణ లో వ్యవసాయ విస్తరణ, సాగు పెంపు, అధిక దిగుబడి సాధించి దేశానికి అన్నపూర్ణగా తీర్చిదిద్దడంలో ఏఈఓల పాత్ర ఎనలేనిదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కొత్త వారిని నియమించి సర్వే చేపట్టాలన్నారు. ఈఓల విజ్ఞప్తి మేరకు డిజిటల్ క్రాప్ సర్వేకు అవసరమైన సహాయకులను నియమించడం, ఏజెన్సీలకు పనిని అప్పగించాలని డిమాండ్ చేశారు. ఏఈఓలలో అత్యధికులు మహిళలు ఉన్నారు. క్రాప్ సర్వే పేరుతో వారిని నిర్మానుష్య వ్యవసాయ కమతాలకు ఎలాంటి రక్షణ లేకుండా ఎలా పంపిస్తారని? వారి భద్రతకు బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. వారు ఇప్పటికే 49 రకాల విధులు నిర్వహిస్తున్నారు. కొత్తగా వారి మీద బరువు ఎందుకు పెడుతున్నారు. ఔట్ సోర్సింగ్ మీద పనిచేస్తున్న వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరించడం ఎంత వరకు సమంజసం.. ప్రజా పాలన అంటే బెదిరింపులేనా అని మండిపడ్డారు. రాష్ట్రంలో నిర్బంధ పాలన కొనసాగుతుందని మండిపడ్డారు.

# కేంద్రమంత్రి ఖట్టర్‌తో నారాయణ భేటీ

## మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 :** ఢిల్లీలో రెండో రోజు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పర్యటించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ సమావేశమయ్యారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులు ముందుకు తీసుకువెళ్లే అంశాలపై కీలకంగా చర్చించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన రెండు ప్రాజెక్టులపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి నారాయణ కోరారు. విజయవాడ మెట్రోను రాజధాని అమరావతికి అనుసంధానించే ప్రతిపాదనలు కూడా ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు ఖట్టర్ దృష్టికి నారాయణ తీసుకెళ్లారు. అమృత్ 2 పథకం గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అమలుకు నోచుకోలేదని..ఆ పథకాన్ని ఇప్పుడు అమలుకు ఉన్న మార్గాలపై ఇరువురు మధ్య కీలక చర్చ జరిగినట్లు తెలిసింది. మంత్రి నారాయణ ప్రతిపాదనలపై కేంద్రమంత్రి ఖట్టర్ సానుకూలంగా స్పందించారు. విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానం చేయాలని మంత్రి నారాయణ ప్రతిపాదించారు. ఇప్పటికే దీనికి సంబంధించి ప్రతిపాదనలు పంపినట్టు కేంద్రమంత్రి ఖట్టర్ దృష్టికి తెచ్చారు. అమృత్ పథకం అమలుపై కూడా కీలక చర్చ జరిగింది. మెట్రో ప్రాజెక్టులపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఖట్టర్ చెప్పినట్టు సమాచారం. గత తెదేపా ప్రభుత్వంలో విజయవాడ మెట్రో ప్రాజెక్టు టెండర్ల వరకు వెళ్లింది. తర్వాత ప్రభుత్వం మారడంతో మెట్రో ప్రాజెక్టును పక్కన పెట్టేశారు. భూసేకరణనూ గత ప్రభుత్వం ఉపసంహరించింది. తాజాగా కూటమి ప్రభుత్వ రాకతో మెట్రో ఎండీగా ఎన్‌పీ రామకృష్ణారెడ్డిని నియమించారు. విజయవాడలో లైట్ మెట్రోకు మళ్లీ ప్రతిపాదిస్తున్నారు. పీఎన్‌బీఎస్ నుంచి ఒక కారిడార్ ఏలూరు రోడ్డులో, మరో కారిడార్ బందరు రోడ్డులో రానుంది. ప్రస్తుతం సుదీర్ఘ పైవంతెన ఎన్‌హెచ్‌ఏఐ నిర్మించనుంది. మెట్రో లైనుకు ఆటంకం లేకుండా ఆదిలోనే చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు.

# అద్వానీకి బిజెపి క్రియాశీలక సభ్యత్వం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 :** బీజేపీ అగ్రనేత లాల్ కృష్ణ అద్వాణికి పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని మంగళవారం అందజేశారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పురందీశ్వరి సహా పార్టీ సీనియర్ నేతలు అద్వాణీ నివాసానికి చేరుకుని ఆయనకు పార్టీ యాక్టివ్ మెంబర్‌షిప్ అందజేశారు. గౌరవసూచకంగా ఆయనను సన్మానించారు. బీజేపీ అగ్రనేత అయిన ఎల్‌కే అద్వాణి 1927 నవంబర్ 8న జన్మించారు. 1942 వలంటీర్‌గా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో చేరారు. 1986 నుంచి 1990 వరకూ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చేశారు. ఆ తర్వాత 1993 నుంచి 1998 వరకు, 2004 నుంచి 2005 వరకూ కూడా పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో కేంద్ర హోం శాఖని నిర్వహించారు. 2024లో ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. కాగా, బీజేపీ రెండు విడతలుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టగా 10 కోట్లకు పైగా సభ్యత్వ నమోదు జరిగింది. గత సెప్టెంబర్ 2న బీజేపీ-2024 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టారు. పార్టీ సభ్యత్వ రెన్యువల్ సర్టిఫికెట్‌ను జేపీ నడ్డా చేతులమీదుగా మోదీ అందుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక తంతు కాదని, కుటుంబ సభ్యుల విస్తరణ అని ప్రధాని పేర్కొన్నారు.

# ఆర్థిక ఉల్లంఘనకు చర్యలేవి..?

బడా వ్యాపారులు బ్యాంకులలో లోన్లు తీసుకుని విదేశాలకు పారిపోయి సంవత్సరాలు గడుస్తున్నా కనీసం ఏమీ చేయలేని పరిస్థితులలో మన వ్యవస్థలు పనిచేస్తున్నాయి. ఆర్థిక ఉల్లంఘన చేసిన వారిని కఠినంగా శిక్షిస్తే ఇంకొకరు తప్పు చేయడానికి భయపడే పరిస్థితులు ఏర్పడతాయి. మా ప్రభుత్వమే ఉందిలే మేమే చూసుకుంటాం వాళ్లు మేం అంతా ఒకటే ఏం చేసినా తర్వాత అయినా చెల్లుతుందిలే అని కొందరు నాయకులు అయితే ప్రజాధనాన్ని దాదాపుగా పది తరాలకు సరిపడే విధంగా ఆర్థిక వనరులను తయారు చేసుకుంటున్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు ప్రెస్‌మీట్ పెట్టి అందులో ఇంత స్కాం జరిగింది ఇందులో అంత స్కాం జరిగిందని చెబుతుంటారు. దానిని నిరూపించి శిక్షపడేలా చొరవ చూపడంలో మాత్రం విఫలమైతున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2జీ స్కాం బయటపడిరది. అప్పట్లో ఈ స్కాం సంచలనంగా మారింది. ప్రస్తుతం ఈ స్కాం పురోగతి ఏమిటో తెలియదు. టెక్నాలజీ ఇంత పెరిగినా అనేక కేసులలో రాజకీయ ఒత్తిడితో నిజానిజాలను తేల్చడంలో సంబంధిత అధికారులకు తలనొప్పిగా మారింది. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లలో పెద్ద స్కాం జరిగిందని దాని త్వరలోనే బయటపెడతామని అన్నారు. విచారణ కోసమే కమిటీ కూడా వేశారు. కానీ గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ఏ ఒక్కరిని కూడా ఆ స్కాంలో భాగంగా అరెస్టులు చేయలేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక లక్ష నాగళ్లతో రామోజీ ఫిలిం సిటీని దున్నేస్తానని చెప్పినా అది జరగలేదు. వీటన్నిటిని పరిగణలోకి తీసుకుంటే అసలు రాజకీయ నాయకులు అందరూ ఒకటే.. దేశంలోనైనా ఇటు రాష్ట్రంలోనైనా ఏ ఒక్క స్కాంలోనైనా తప్పు చేసిన వారికి శిక్ష పడుతుందనే నమ్మకం లేకుండా పోయింది. దేశంలో రాజకీయ నాయకులు ఉత్తమ పలుకు బడిని తమ పదవిని అడ్డం పెట్టుకొని కొన్ని వేల కోట్ల రూపాయలను కొల్లగొడుతూ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారు. ప్రభుత్వ పనులకు సంబంధించిన టెండర్లు నిర్వహించేటప్పుడు ఆ టెండర్ వివరాలను ప్రజలకు ఎందుకు వివరించలేకపోతున్నారో ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చిన్న చిన్న కాంట్రాక్టర్ నుంచి పెద్ద కంపెనీల వరకు ప్రభుత్వం నుంచి వెలువడే ప్రతి టెండర్ ప్రజా ప్రతినిధులకు సంబంధించిన కంపెనీలకే వస్తు న్నాయి. ప్రభుత్వంలో ఏ చిన్న పథకాన్ని లాంచ్ చేసినా ప్రభుత్వం పేపర్ ప్రకటనలతో పాటు సోషల్ మీడియాలో కూడా ప్రచారం చేస్తుంది. కానీ వేలకోట్ల పనుల టెండర్లుకు బహిరంగ ప్రకటనలు ఎందుకు చేయలేకపోతున్నారు? ప్రజల ముందు ఎందుకు పెట్టలేకపోతున్నారో.. అందులో ఉన్న ఆంతర్యమేమిటో వాళ్లకే తెలియాలి. ప్రజలకు తెలియజేస్తే అ టెండర్ ఏ కంపెనీకి దక్కింది ఆ కంపెనీ తాలూకు వివరాలు, కంపెనీ స్ట్రాటజీ ఏమిటి అనేది ప్రజలకు తెలిసి పోతుంది. అందుకే ప్రజలకు తెలుపడం లేదు. ఆర్థిక ఉల్లంఘనకు పాల్పడిన వ్యక్తులు కఠినంగా శిక్షించబడాలి. భారత దేశ వ్యవస్థలో ఇప్పటివరకు కొన్ని జరిగిన సంఘటనలలో ఆర్థిక ఉల్లంఘనలో బ్యాంకులు వ్యవహరించిన తీరులో ప్రజా ప్రతినిధులకు, వ్యాపార వేత్తలకు ఒకరకంగా సామాన్య ప్రజలకు మరో రకంగా వ్యవహరించడం మనమందరం గమనించాం. అలా ఎందుకు జరగాలి? తప్పుచేసిన వారు ఎవరైనా సరే సమానమే కదా? సామాన్యులకు ఒక న్యాయం ప్రజాప్రతినిధులకు వ్యాపారవేత్తలకు మరొక న్యాయమా? అధికారులు వ్యవహార తీరు బాధ కలిగిస్తుంది. గల్ఫ్ దేశాలలో ఆర్థిక ఉల్లంఘన చేస్తే శిక్షించబడే చట్టాలు కఠినంగా ఉన్నాయి. మన భారతదేశంలో కూడా చట్టాలు కఠినతరం చేయాలని ఒక భారతీయ పౌరుడిగా కోరుకుంటున్నా.. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా గత పది సంవత్సరాలలో జరిగిన కుంభకోణాలను బయట పెట్టి వారిని కఠినంగా శిక్షించి వారి వద్ద నుండి ఆస్తులు జప్తు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందో లేదో వేచి చూడాలి.

ఎడిటర్

# పసిడి ప్రియులకు భారీ షాక్..



దీపావళి పండగ వేళ బంగారం ధరలు చూస్తుంటే మహిళలకు భారీ షాకే తగిలినట్లు అనిపిస్తోంది. వెండి, బంగారం ధరలు గత కొన్ని రోజులుగా ఎగబాకుతూ కొన్నాలా వద్దా.. అనే ఆలోచనలో పడేస్తున్నాయి. దీపావళి ముందు వచ్చే ధంతేరాస్ రోజున బంగారం కొనడం భారతీయ మహిళలకు ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈసారి రేట్లు చూస్తుంటే మాత్రం పసిడి కొనేందుకు సిద్ధపడినా.. కొనాల్సిన దాని కంటే తక్కువ కొనే అవకాశాలూ మెండుగా కనిపిస్తున్నాయి. ప్రతి రోజూ ధరలు చుక్కలను తాకుతున్నాయి. దేశీయంగా బులియన్ ధరలు సరికొత్త ఆల్‌టైం రికార్డు నెలకొల్పాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ డేటా ప్రకారం ఢల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు) బంగారం ధర రూ.750 పెరిగి రూ.80,650కి చేరింది. అలాగే 10 గ్రాముల పసిడి రూ.80,000 స్థాయిని దాటింది. వెండి ధర అయితే ఏకంగా రూ.5,000 పెరిగి రూ.99,500కు చేరుకుంది. మరోవైపు హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములకు రూ.220 పెరుగుదలతో రూ.79,640కి, 22 క్యారెట్ల రేటు రూ.200 పెరిగి రూ.73,000 చేరకున్నాయి. కిలో వెండి రూ.2వేలు ఎగబాకి రూ.1,09,000 ధర పలికింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఇవాళ బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. హైదరాబాద్ మార్కెట్‌లో నిన్న 24క్యారెట్ల పసిడి ధర 10గ్రాములకు రూ.220పెరిగి రూ.79,640కి చేరింది. నేడు తులానికి రూ.10మేర పెరిగి రూ.79,650కి చేరుకుంది. అలాగే నిన్న 22 క్యారెట్ల రేటు తులానికి రూ.200 పెరిగి రూ.73,000కు చేరగా.. నేడు 10గ్రాములకు రూ.10మేర పెరిగి రూ.73,010కి చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం నగరాల్లోనూ అదే రేట్లు కొనసాగుతున్నాయి. 22 క్యారెట్ల 10గ్రాముల రేటు రూ.73,010ఉండగా, 20క్యారెట్ల 10గ్రాముల ధర రూ.79,650గానే ఉంది. ఇక వెండి విషయానికి వస్తే.. హైదరాబాద్ మార్కెట్‌లో నిన్న కిలోకు రూ.2వేలు పెరిగి రూ.1,09,000లకు చేరింది. నేడు కిలోకు రూ.100లు పెరిగి రూ.1,09,100కు ఎగబాకింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం నగరాల్లోనూ వెండి ధరలు ఇదే రేటు పలుకుతున్నాయి.

# బహుముఖ ప్రజ్ఞాశాలి న్యాయపతి

న్యాయపతి కామేశ్వరి, రాఘవరావుల గురించి ఈ తరం వారికి ఎక్కువగా తెలియక పోవచ్చు. రేడియో ప్రధాన ప్రసార సాధనంగా, తెలుగు ప్రజల నిత్య జీవితాలతో పెనవేసుకు పోయిన రోజులలో రేడియో 'అక్కయ్య, అన్నయ్య'లుగా ప్రసిద్ధులైన వారిద్దరు, ఆంధ్ర బాలానంద సంఘం పేరుతో 1939–40 నుండి 1955–56 ప్రాంతం వరకు మద్రాసు, ఆ తరువాత హైదరాబాదు నుండి తెలుగులో బాలల సాహిత్యానికి చేసిన కృషి అనన్య సామాన్యం. ప్రత్యేకంగా వాళ్లిద్దరు కలిసి చేసిన రేడియో కార్యక్రమాలు కొన్ని అజామరాలుగా నిలిచి పోయాయి. వారు రాసి కొంత వరకు బాణీలు కట్టిన కొన్ని పాటలు కంప్యూటర్.ఎం.వి సంస్థ ద్వారా రికార్డులుగా వెలువడ్డాయి. రేడియో అక్కయ్యగా పేరుపొందిన న్యాయపతి కామేశ్వరి (1908 – 1980) విజయ నగరంలోని 1908లో పండితుల, విద్వాంసుల కుటుంబంలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం తరువాత విశాఖపట్నం లోని క్వీన్ మేరీ బాలికల ఉన్నత పాఠశాలలో చదివారు. తిరిగి విజయనగరం మహారాజా కళాశాలలో డిగ్రీ 1932లో పూర్తిచేశారు. ఆ కాలంలో బి.ఎ. ఉత్తీర్ణులైన మొట్టమొదటి మహిళ ఆమే. తరువాత కొంతకాలం నూజివీడు ఎస్టేటులో కపిలేశ్వరపురం జమిందారిణి జగదీశ్వరమ్మలు ఇంగ్లీషు నేర్పారు. 1934లో న్యాయపతి రాఘవరావును వివాహం చేసుకున్నారు. తరువాత 1937లో మద్రాసులోని వెల్లింగ్టన్ టీచర్ ట్రైనింగ్ కాలేజీ లో ఉపాధ్యాయ శిక్షణ (ఎల్.టి.) పూర్తిచేశారు. ఇద్దరి అభిప్రాయాలు కలియడంతో భర్తకుతోడుగా, చెన్నై రేడియో కార్యక్రమాలలోను, బాల పత్రిక నిర్వహణలోను ఆమె చురుగ్గా పాల్గొన్నారు. చెన్నై ఆకాశవాణి కేంద్రం వారు ఆటవిడుపు పేరుతో పిల్లల కార్యక్రమ నిర్వహణ చేపట్టి, ఆ కార్యక్రమ నిర్వహణ బాధ్యలను న్యాయపతి దంపతులకు అప్పగించారు. ఆ విధంగా ఆమె రేడియో అక్కయ్యగా స్థిర పడి పోయారు. రాఘవరావు ఈమెతో పాటుగా రేడియో కార్యక్రమాన్ని నిర్వహిస్తూం డటంతో, ఆయనకు రేడియో అన్నయ్యగా పేరొచ్చింది. తరువాత ఈ కార్యక్రమం బాలానందంగా రూపాంతరం చెంది ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ద్వారా పలు సంవత్సరాలు వారిద్దరిచే నిర్వహించడం జరిగింది.ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో న్యాయపతి కామేశ్వరి స్త్రీల కార్యక్రమాలకు ప్రయోక్తగా పని చేసేవారు. ఆకాశవాణి హైదరాబాద్ లో పనిచేస్తున్న కామేశ్వరి రేడియోకు అటు పత్రికలకు, రంగస్థలానికి అనేక నాటికలు, కథలు, గేయాలు రాసేవారు. చాలా మంది బాలలను నటులగా, కళాకారులుగా తీర్చిదిద్దారు. అనేక పల్లె ప్రాంతాలలో రేడియో మహిళా మండలలు ఏర్పాటు కావడానికి కృషి చేశారు. పేద మధ్య తరగతి మహిళల అభ్యున్నతికి పాటుపడిన స్త్రీ న్యాయపతి కామేశ్వరి. ఆనాటి కేంద్ర ప్రసారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రశంసలను కూడా ఈమె అందుకున్నారు. బొమ్మల కొలువులు ఉత్సవాలు విహార యాత్రలు నిర్వహించే వారు. సామాజిక స్పృహ కలిగించేవిగా ఉండే ఆమె రచనలలో సహజత్వం ఉట్టిపడేలా ఉండి, సజీవ రూపాలుగా రూపు దిద్దు కున్నవి. కథలు బాలలకు సులభంగా అర్థమై పోతాయి. ఈమె రాసిన కథల్లో " అనగనగా ఆకలి కథ, ఇల్లు ఇరకాటం, ఆ చంద్రం, దోమ కోతి, తాత అవ్వ కథ, అమ్మమ్మ బహుమానం, " కోతి చేష్టలు", నాలుగు ఏనుగుల కథలు ముఖ్యమైనవి. కామేశ్వరి వ్రాసే నాటికలలో ఉన్న పాత్రలు అన్నీ ఆడపిల్లల పాత్రలే ! పిల్లలను చేరదీసి మంచి అలవాట్లు ఏవో, చెడు అలవాట్లు ఏవో కామేశ్వరి విడ మరిచి చెప్పేవారు. ఆంధ్ర బాలానంద సంఘం కార్యక్ర మాల కోసం తన సొంత భవనాన్ని దారాదత్తం చేశారు. కామేశ్వరి ఆశయాల మేరకు మర్రి చెన్నారెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో జవహర్ బాల భవన్ ఏర్పాటు చేశారు. మండలి వెంకట కృష్ణారావు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కామేశ్వరరావు కోరిక మేరకు ఆంధ్ర ప్రదేశ్ బాలల అకాడమీ స్థాపన జరిగింది.1975లో తొలి అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరిగిన సందర్భంగా బాల సాహిత్యానికి చేసిన సేవలకు గాను ఆమెను ఘనంగా సత్కరించడమే గాక 1978లో "బాలబంధు" బిరుదుతో ఆంధ్ర ప్రదేశ్ బాలల అకాడమీ వారు సత్కరించారు.1981లో కామేశ్వరి రచనలను అన్నింటినీ కలిపి " భోగి పళ్ళు " అనే సంకలనంగా తెచ్చారు. బాలానంద మహోద్యమానికి భర్త న్యాయపతి రాఘవ రావుకు సర్వవిధాలా సహకరిం చిన కామేశ్వరి తన 72వ ఏట 1980 అక్టోబర్ 23వ తేదీన ఈ లోకం వదిలి వెళ్లారు.

# చిరుతల హత్యపై పవన్ ఆందోళన

## సమగ్ర విచారణ జరపాలని ఆదేశం



**అమరావతి, అక్టోబర్ 22 :** చిత్తూరు జిల్లా కౌండిన్య అభయారణ్యంలో చిరుత పులులను చంపుతున్న ఘటనలపై సమగ్రంగా విచారణ చేపట్టాలని అధికారులను ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. చిరుతపులి దాని గోళ్ల కోసం నాలుగు కాళ్లను విరిచేశారని ఆందోళన వ్యక్తం చేశారు. దాని దంతాలు కూడా తొలగించిన ఘటన అమానవీయమని పవన్ కళ్యాణ్ అన్నారు. చిరుత పులిని దారుణంగా చంపిన ఘటనపై పవన్ కళ్యాణ్ సంబంధిత అధికారుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిరుతల అనుమానాస్పద మరణాలపై పకడ్బందీగా విచారణ చేసి నేరస్తులను గుర్తించాలని అన్నా రు. ఏపీవ్యాప్తంగా జరిగిన అన్ని వన్యప్రాణుల వేట ఘటనలపై సవివరమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వన్యప్రాణులను వేటాడటం, వాటి అవయవాలతో వ్యాపారాలు చేసేవారిని ఏ మాత్రం ఉపేక్షించవద్దని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవా లని పవన్ కళ్యాణ్ కోరారు. కాగా.. వేటగాళ్ల ఉచ్చులో పడి చిరుత పులి మృతిచెందింది. చిత్తూరు జిల్లా యాదమరి మండలం తాళ్లమడుగు గ్రామ సమీపంలోని అటవీప్రాంతంలో జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది. అటవీశాఖ అధికారుల కథనం మేరకు... అటవీ ప్రాంతంలో దుర్వాసన వస్తోందని, అక్కడో చిరుత కళేబరం పడి ఉందని పశువుల కాపర్లు సమాచారం ఇవ్వడంతో చిత్తూరు డీఎఫ్‌వో భరణి, ఎఫ్ఆర్‌వో బాలకృష్ణారెడ్డి, ఎస్ఐ ఈశ్వర్ సిబ్బందితో కలసి వెళ్లి పరిశీలించారు. చిరుత మరణించి నాలుగైదు రోజు లు అయిందని, చిరుత కాళ్లు, దంతాలు కనిపిం చకపోవడం తో అపహరించారని నిర్ధారించారు. చిరుత కళేబరానికి తిరుపతి జూ వెటర్నరీ వైద్యులు పోస్టుమార్టం నిర్వహించాక అటవీశాఖ అధికారులు దహనం చేశారు.

# నవంబర్ 2నుంచి కార్తీక మాసోత్సవాలు

**నంద్యాల, అక్టోబర్ 22 :** శ్రీశైలం శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామి పుణ్యక్షేత్రం దేవీనవరాత్రులు అంగరంగవైభవంగా ముగిశాయి. ఇప్పుడు కార్తీక మాసోత్సవాలకు శ్రీశైలం క్షేత్రం ముస్తాబవుతోంది. నవంబర్ 2 నుంచి డిసెంబర్ 1 వరకు కార్తీక మాసోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు మంగళవారం ఉదయం ఉత్సవాలకు సంబంధించిన వివరాలను ఈవో చంద్రశేఖర్ రెడ్డి మీడియాకు తెలియజేశారు. కార్తీకమాసమంతా శ్రీశైలంలో గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేశామని వెల్లడించారు. శని, ఆది, సోమవారం కార్తీక పౌర్ణమి, ఏకాదశి రోజులలో స్వామివారి స్పర్శ దర్శనం అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. రద్దీ రోజులలో మినహా మిగిలిన రోజులలో విడతల వారిగా సామూహిక అభిషేకాలకు అవకాశం కల్పించాలని నిర్ణయించినట్లు చెప్పారు. రద్దీ రోజులలో అమ్మవారి అంతరాలయంలో కుంకుమార్చన, పూజలు తాత్కాలికంగా నిలుపుదల చేసి.. అమ్మవారి ఆశీర్వచన మండపంలో కొనసాగింపు ఉంటుందన్నారు. కార్తీక దీపారాధనకు భక్తులకు ఆలయ ఉత్తర మాడవీధిలో ఏర్పాటుకు సిద్ధం చేసినట్లు తెలిపారు. నవంబర్ 15న కార్తీక పౌర్ణమి కావడంతో కృష్ణమ్మకు పుణ్య నదిహారతి, సారే సమర్పణ, జ్వాలతోరణం కార్యక్రమం ఉంటుందని ఈవో చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల శ్రీశైలం పుణ్యక్షేత్రంలో దసరాశరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ప్రతీరోజు ఒక్కో రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# వానొచ్చే వరదొచ్చే

ఒక్కొక్కటి మొదలైంది
చినుకు తడి చిత్తడి వడిలో
నేలమ్మ ముద్దైపోయింది
మెరుపుల మిరుమిట్లుతో
ప్రకృతి తళుక్కున మెరిసింది
ఉరుముల ప్రతిధ్వనులతో
నలుదిక్కులకు కంపరమొచ్చింది

చిటపటమనే వాన చినుకులు
పటపటమని వాలిపోయాక
పిల్ల కాలువ పరుగుదీసింది
తీరం ప్రాంతం తుఫానుకు
ఒక్కసారిగా ఉలిక్కిపడింది
నెర్రలిడిచిన గోడలన్నీ
ఉక్కిరిబిక్కిరి ఐపోతూనే
పొరలు పొరలుగా నేలకొరిగింది

తడిసిపోయిన పంట చేను
కంకిని కాపెట్టే పనిలో పడింది
మూకుమ్మడి వాన మబ్బుల్తో
గింజల రాశి కకావికలమైంది
బురదంటిన నేలలో పాదం
ఇరుక్కుపోయి విలవిలలాడింది
ఇరుకు జీవన గతి
చిత్తడితో తరుక్కుపోయింది

వెలుస్తున్న పైకప్పుతో
నెత్తి మీద చినుకు
తాండవమాడింది
వరదలతో పట్నం కాస్త
సంద్రమై పడవల్ని నడిపించింది
వానొచ్చే వరదొచ్చే వేళ
తలదాచుకునే పనిలో
లోకం మునిగిపోయింది

– నరెద్దుల రాజారెడ్డి
సెల్ : 9666016636



# శాటిలైట్ సేవలతో అందరికీ

## ఇంటర్నెట్ సునీల్ భారతీ మిత్తల్

మారుమూల ప్రాంతాలకూ శాటిలైట్ కమ్యూనికేషన్స్ అనే 'మ్యాజిక్ బులెట్' ద్వారా ఇంటర్నెట్ వెలుగులు అందించవచ్చని భారతీ ఛైర్మన్ సునీల్ భారతీ మిత్తల్ పేర్కొన్నారు. టెలికాం కంపెనీలకు ఈ రూపేణ గొప్ప అవకాశం ముందుందని సోమవారమిక్కడ జరిగిన 'ఎన్‌డీటీవీ వరల్డ్ సమిట్'లో పేర్కొన్నారు. 'ప్రపంచంలో దాదాపు 200 కోట్ల మంది ప్రజలు ఇంటర్నెట్‌తో ఇంకా అనుసంధానం కాలేదు. మన దేశంలోనూ పలు ప్రాంతాలు ఇలా ఉన్నాయి. ఎడారులు, అడవులు, తీర ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్ కానీ, ఫైబర్ సేవలు కానీ అందించలేం. ఈ ప్రాంతాలకు శాటిలైట్ కమ్యూనికేషన్స్ అవసరం. దేశంలో 5% మంది జనాభాకు ఇంకా ఇంటర్నెట్ చేరాల్సి ఉంది. వీరు దేశంలోని 25% భూభాగంలో నివసిస్తున్నారు. అంటే అధిక విస్తీర్ణం.. తక్కువ జనాభా అన్నమాట. కాబట్టి వీరికి శాటిలైట్ ద్వారానే ఇంటర్నెట్‌ను అందించగలమ'న్నారు. భారత్‌లో శాటిలైట్ స్పెక్ట్రమ్ కేటాయింపు పద్ధతి విషయంలో అమెరికా కుబేరుడు ఎలాన్ మస్క్‌తో దేశీయ టెలికాం సంస్థల అధిపతులు ముకేశ్ అంబానీ, మిత్తల్ విభేదిస్తున్న తరుణంలో మిత్తల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

# స్వయం ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయం

- పోలీసు రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ఆర్మీ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు
- స్థానిక యువతకు బ్యాంకులు రుణాలు అందించే ప్రక్రియ వేగవంతం
- నిరుద్యోగ యువతను వ్యాపారవేత్తలుగా మార్చే విధంగా ప్రణాళిక
- పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎస్సీ ఎస్టీ హబ్ సెల్ ఏర్పాటు
- దేశంలోనే మొదటిసారిగా నాగర్ కర్నూల్ జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు
- నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి





**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** నాగర్ కర్నూల్ పట్టణంలోని తేజ కన్వెన్షన్ హాల్ నందు నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం పార్లమెంటు పరిధిలోని సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల ద్వారా నిరుద్యోగ యువత కు స్వయం ఉపాధి, ఆర్థికం గా ఎలా బలపడాలి, వారి ప్రాంతాలకు ఎలాంటి పరిశ్రమలు నిర్మించుకోవాలి అనే అంశాల మీద అహగాహన సదస్సు లో ఎంపీ డాక్టర్ మల్లు రవి తో కలిసి ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కుచకుళ్ల రాజేష్ రెడ్డి అధ్యక్షత వహిస్తూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని సంకల్పంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకమని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. దేశంలోనే మొదటిసారిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అవగాహన సదస్సు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో నిర్వహించడం ఆనందదాయకమని తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లురవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణరెడ్డి మెగా రెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, నాగర్ కర్నూల్ వనపర్తి జిల్లా కలెక్టర్లు, మూడు జిల్లా అదనపు కలెక్టర్లు , కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు, జాతీయ , రాష్ట్ర, జిల్లాల ఉన్నతాధికారులు, జిల్లాల అధికారులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ... నాగర్ కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో దేశంలోని వివిధ ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో స్థానిక ఎన్జీవో సంస్థ అవార్డు సహకారంతో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు అయ్యే అన్ని రకాల సంక్షేమ పథకాలను నాగర్ కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గం ప్రజలు ఉపాధి అవకాశాలను పెంపొందించుకునే విధంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, దేశంలోని వివిధ రకాల బ్యాంకులో అందిస్తున్న రుణాలు సబ్సిడీలు ప్రజలకు తెలిసే విధంగా బ్యాంక్ అధికారులచే స్థానిక యువతకు అవగాహన కల్పించామని తెలిపారు. యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడానికి దేశంలోని వివిధ రకాల సంస్థలు పరిశ్రమల అధికారులను నాగర్ కర్నూల్ జిల్లా లో జరిగిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల అవగాహన సదస్సుకు హాజరయ్యారు. సూక్ష్మ చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలను స్థాపించడానికి కావలసిన వనరులు నైపుణ్యాలు పెట్టుబడి పలు అంశాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. వివిధ రకాల బ్యాంకుల చైర్మన్ ల తో మాట్లాడి స్థానిక యువతకు బ్యాంకులు రుణాలు అందించే ప్రక్రియను వేగవంతం చేసేలా అధికారులతో మాట్లాడి ఒప్పించామని తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో మధ్యతరహా, భారీ పరిశ్రమలు లేవని వీటి ఏర్పాటుపై ప్రయత్నాలు చేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామని తర్వాత జిల్లాకు ఒకటి చొప్పున ఏడు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నామని తెలియజేశారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎస్సీ ఎస్టీ హబ్ సెల్ ఏర్పాటు చేయనున్నట్లు నిరుద్యోగ యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముందు ముందు అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.. స్థానిక యువత కోసం వారి భవిష్యత్తు కోసం నిత్యం ప్రజా ప్రతినిధులతో చర్చించి భవిష్యత్తులో వివిధ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పోలీసు , ఆర్మీ ఉద్యోగాల కొరకు అభ్యర్థులకు శిక్షణ కేంద్రాలను, సెంటర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.. డిగ్రీ పూర్తి చేసిన యువత సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ దిశగా ప్రయత్నాలు ప్రారంభించాలని, ప్రభుత్వ ఉద్యోగం తో పాటు ప్రైవేటు ఉద్యోగాలు కూడా అనేకం ఉన్నాయని, ప్రైవేటు ఉద్యోగాలకు కావలసిన నైపుణ్యాన్ని యువత అందిపుచ్చుకోవాలని, నిత్యం తమ యొక్క నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే 50 వేల ఉద్యోగాలు కల్పించిందని వీటిలో టీచర్లు ఏఎన్ఎంలు లాంటి ఉద్యోగాలు ఉన్నాయని భవిష్యత్తులో కూడా అనేక ఉద్యోగాలు కల్పిస్తామని తెలియజేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నిరుద్యోగ యువతను వ్యాపారవేత్తలుగా మార్చే విధంగా మూడు జిల్లాల కలెక్టర్లు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నెల రోజుల తర్వాత డిసిసిబి బ్యాంక్ ఆధ్వర్యంలో 150 కోట్ల రూపాయల తో నాగర్ కర్నూల్ లో లోన్ మేళా నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున యువత హాజరయ్యారు.

విద్యా జ్ఞానంతో పాటు అంతర్జాతీయ నైపుణ్య అవకాశాలను అందిపుచ్చుకోవాలి, 50 లక్షల సొంత నిధులతో నిరుద్యోగ యువతకు సమాచార దీపిక, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నిరుద్యోగ యువతకు ఇంత పెద్ద స్థాయిలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేకంగా అభినందించారు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ...విద్య నైపుణ్యం తో పాటు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యువత స్వయం ఉపాధి లక్ష్యంగా కృషి చేయాలని మంత్రి అన్నారు.

ప్రతి యువతి యువకులు విద్యా జ్ఞానంతో పాటు అంతర్జాతీయ నైపుణ్య అవకాశాలను పొందుపరచుకోవడం ప్రస్తుత ఎంతో ఆవశ్యకత ఉందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ రంగంలో వందమందికి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఉంటే ప్రైవేట్ రంగంలో 99 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశాలు ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు.ప్రతి నియోజకవర్గంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలతో పాటు యువతకు ఉద్యోగ కల్పనపై అవగాహన కల్పించేందుకు 50 లక్షల రూపాయలను తన నిధులతో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అందుకు జిల్లాల కలెక్టర్లు ప్రతి జిల్లాలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేలా సమాచారాన్ని పొందుపరిచి ఒక పుస్తకం రూపంలో రూపొందించాలని సూచించారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి వ్యక్తి ఏదో ఒక రంగంలో నైపుణ్యం సాధించేలా ప్రజా ప్రతినిధులందరం కృషి చేస్తామన్నారు.ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ నైపుణ్య అవకాశాలను కల్పించాలన్న ఉద్దేశంతోనే తన నిధుల నుండి అధిక శాతం నిధులు విద్యా రంగానికే ఖర్చు చేస్తున్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ, 50వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలకు పోటీ పడుతూనే ప్రైవేటు రంగ పరిశ్రమలను నెలకొల్పుతూ మరో పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాణించాలని మంత్రి సూచించారు. ప్రతి నియోజకవర్గానికి ఒక నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో యువతకు ఉపాధి అవకాశాలు అధికంగా ఉంటాయన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు అనేక ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతోనే అనేక పథకాలను అమలు చేస్తుందని ప్రతి సమగ్ర సమాచారాన్ని నిరుద్యోగులకు చేరే విధంగా ఒక ప్రత్యేక సమాచార పుస్తకాన్ని ఏర్పాటు చేసి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు.

ప్రతి కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, వివిధ సంస్థల ప్రైవేటు రంగాల్లో యువతకు నైపుణ్య అవకాశాలు,శిక్షణ, అవగాహన కనిపించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... నాగర్ కర్నూలు జిల్లాలో ని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాల కల్పనకై నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ కు అభినందనలు తెలియజేస్తూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలు, అందించే రుణాలు ,సబ్సిడీలు స్థానిక యువతకు తెలిసేలా వారు ఉపయోగించుకునేలా బ్యాంకు ప్రతినిధులు సరైన అవగాహన కల్పించాలని సూచించారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు వ్యాపారంగంలోనూ అనేక అవకాశాలు ఉన్నాయని, ఉపాధి కల్పనకు దారి చూపే కార్యక్రమాలను నైపుణ్యము నిబద్ధత తో కూడిన క్రమశిక్షణ ద్వారా సమాజంలో గుర్తింపు పొందిన వ్యక్తులుగా మారే అవకాశం ఉంటుందని, యువత వ్యాపారవేత్తలుగా మారడానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

అంతకుముందు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి అధికంగా హాజరైన నిరుద్యోగ యువతీ యువకులు తమతమ విద్యా అర్హతలు నైపుణ్యాల కు అనుగుణంగా ప్రైవేటు పారిశ్రామిక రంగాల్లో ఉపాధి అభివృద్ధి అవకాశాలను ఆయా బ్యాంకులు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి తమకు నచ్చిన పారిశ్రామిక రంగాల్లో రుణా సదుపాయాలు పొందేందుకు తమ తమ పేర్లను నమోదు చేయించారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పేందుకు అధికారులు నిరుద్యోగ యువతీ యువకులకు అవగాహన కల్పించారు.

**శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ...** యువత స్వయం ఉపాధితో వివిధ ప్రైవేటు రంగాల్లో ఉన్నత స్థాయిలో రాణించిన పారిశ్రామిక వేత్త లను ఆదర్శంగా తీసుకొని, నైపుణ్య అవకాశాలను పొందుపరచుకొని జీవితంలో పారిశ్రామిక వేత్తలుగా రాణించి పదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ యువతీ యువకులకు ఇంత పెద్ద స్థాయిలో అవగాహన ఏర్పాటుచేసిన ఎంపీ మల్లు రవిని ప్రత్యేకం గా అభినందించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అనేక సంస్థల ను రప్పించి అవగాహన కల్పించడం యువతకు ఇది ఒక సువర్ణ అవకాశం అని శాసనమండలి సభ్యులు దామోదర్ రెడ్డి అభివర్ణించారు.

**అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ...** నల్లమల్ల ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈరోజు నాగర్ కర్నూల్ కేంద్రంలో ఇంత పెద్ద స్థాయిలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతీ, యువతకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న తపనతో రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వ రంగ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. విద్యార్థులు డిగ్రీ తర్వాత ఆకాశమే హద్దుగా పారిశ్రామిక వేత్తలుగా దూసుకుపోయి పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా యువతకు కోరారు.

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి మాట్లాడుతూ...** తాను డిగ్రీ అనంతరం పారిశ్రామిక రంగంలో రాణించి 600 మంది మంది నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నిర్మాణ రంగంలో రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కూడా తన సంస్థ ఎంతో ఉన్నతంగా కొనసాగుతుందని, ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా, ప్రైవేట్ రంగంలో కూడా రాణించేందుకు నేను కూడా ప్రస్తుత యువతకు ఒక ఉదాహరణగా నిలుస్తానని ఎమ్మెల్యే మెఘా రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతోనే నేడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే వివరించారు .

**కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.....** నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ ఉద్యోగం ఒకటే ప్రామాణికం గా తీసుకోకుండా ప్రైవేటు రంగంలో కూడా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. తనుకూడా ప్రైవేటు విద్యాసంస్థలను నెలకొల్పి అనేకమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించి వారి కుటుంబాలకు అండగా ఉంటున్నందుకు నేను ఎంతో గర్వపడుతున్నానని. ప్రైవేటు రంగ విద్యాసంస్థలు రాష్ట్రస్థాయిలోని ఒక గుర్తింపు పొందిన సంస్థకు చైర్మన్ గా వ్యవహరిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...**
డిసిసిబి బ్యాంకు ద్వారా కూడా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతీ యువకులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ అవకాశాలను కల్పించి వారి అభ్యున్నతికి తమ సంస్థ పని చేస్తుందని ఆయన చెప్పారు.

**తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ....**
రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మైనార్టీ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మైనారిటీ యువతీ యువకులకు వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి ఉన్నత స్థాయిలో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ అండగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. 3000 కోట్లు యువతి యువకుల ఉపాధి అవకాశాలకు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఐకేపి సెంటర్లలో రైతులకు ఇబ్బందులు

- కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి..
- తేమ శాతం లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**జగిత్యాల :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపి సెంటర్లలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మేడిపల్లి మండలం కాచారం గ్రామం, భీమారం మండలాల్లోని దేశాయిపేట్,గోవిందారం గ్రామాల్లో ఐకేపీ ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐకేపీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వివరాలు పక్కాగా నమోదు చేయాలని అధికారుల కు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీటి వసతి కల్పించాలని సూచించారు.ఆధార్ పట్టా పాస్ బుక్ వంటి వివరాలను కేంద్రంలో పెట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు.అదేవిధంగా గన్ని బ్యాగులు,టార్పలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు.వర్షం పడే అవకాశం ఉన్నందున ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడవకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.ఆర్.డి.ఏ మధన్ మోహన్, డి.ఎస్.ఓ డీఎం,తహశీల్దార్ వసంత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ కేసుల పెరుగుదలపై బాధ్యతతో చికిత్స అందేలా చూడాలి

**వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలి**
**జోనల్ కో ఆర్డినేటర్ ఫర్ నెగ్లెక్టెడ్ ట్రాపికల్ డిసీజెస్ డాక్టర్ శిరీష పటేల్**



**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** లెప్రసీ కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయని వాటి పైన తగిన శ్రద్ధ కనబరిచి భాదితులకు చికిత్స అందేలా చూడాలని జోనల్ కో ఆర్డినేటర్ ఫర్ నెగ్లెక్టెడ్ ట్రాపికల్ డిసీజెస్ డాక్టర్ శిరీష పటేల్ సూచించారు. మంగళవారం జగిత్యాల జిల్లా ను సందర్శించిన ఆమె జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.డి సమీయుద్దీన్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెగ్లెక్టెడ్ ట్రాపికల్ డిసీజెస్ లో డెంగ్యూ,చికెన్ గున్యా, లిస్మోనియాసిస్, లెప్రసీ, లింఫాటిక్, ఫైలేరియాస్ తదితర అనేక రకాల వ్యాధులు ఉన్నాయని వాటిపైన ప్రజల్లో తగిన అవగాహన కల్పించి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా జిల్లాలో లెప్రోసి కేసులు ఎన్ని ఉన్నాయి? వాటికి సరిపడా మెడిసిన్ ఉన్నదా అని అడిగి తెలుసుకున్నారు.సంబంధిత రికార్డులు, ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు పెన్షన్ డబ్బులు అందుతున్నాయా లేదా అని పరిశీలించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టడానికి కృషి చేసిన వైద్య సిబ్బంది సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యా, ఆరోగ్య శాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్ ఫర్ టీబీ ,లెప్రసీ, అండ్ హెచ్ఐవి ఎయిడ్స్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ , అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ,సి.హెచ్.ఓ గట్టు శ్రీధర్ , ఆరోగ్య విస్తీర్ణ అధికారి అవారి శ్రీధర్,హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, డిఏలు మంజూరు చేయాలి

**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం..**
**మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలచే నిరసన తెలిపిన ఉపాధ్యాయులు..**

**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :** ఉద్యోగ,ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు నరేందర్ రావు, జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్యలు డిమాండ్ చేశారు.మంగళవారం జగిత్యాల పట్టణ మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలచే నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ అత్యవసరాల కోసం దాచుకున్న జి.పి.ఎఫ్ మొత్తం సంపాదిత సెలవు, మెడికల్ రియంబర్స్మెంట్, సప్లిమెంటరీ వేతనాల బిల్లులు ఏడాది కాలం దాటిన మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక ఉద్యోగి ఇల్లు కట్టుకోవాలన్న ఇంట్లో పెళ్లి జరిపించాలన్న దాచుకున్న డబ్బులు వచ్చే పరిస్థితి లేదని వాపోయారు. రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీటిని చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్, గడ్డం మైపాల్ రెడ్డి, శ్రీధర్, జి. వి.రామకృష్ణ, సురేందర్, సాయిని శ్రీనివాస్, కొలుముల శ్రీనివాస్,జంగిలి గంగాధర్,దేవరకొండ శ్రీనివాస్, సి.హెచ్ రమేష్, జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎస్.రాజేందర్, రామకృష్ణ, రాజేశ్వరరావు, రమేష్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అల్ ఇండియా యూనివర్సిటీ సెలక్షన్‌లో కాకతీయ యూనివర్సిటీ మహిళలకు అవకాశం



**వారధి న్యూస్, జనగామ:** ఆల్ ఇండియా యూనివర్సిటీ సెలక్షన్‌లో ఇప్పటివరకు కాకతీయ యూనివర్సిటీ నుంచి పురుషులకే మాత్రమే పాల్గొనే అవకాశం ఉండగా, మహిళలకు మాత్రం అవకాశమివ్వలేదు. గత 5-6 సంవత్సరాలుగా టైక్వాండో మాస్టర్లు మహిళలకు అవకాశం కల్పించాలని ప్రయత్నాలు చేసినా, అనుకున్న ఫలితం రాలేదు. ఈ సారి తెలంగాణ రాష్ట్ర టిఎఫ్ఐ సెక్రటరీ ప్రవీణ్ మరియు జనగామ జిల్లా ఏకాశీల ప్రిన్సిపాల్ మల్లిఖార్జున ప్రయత్నాలతో, యూనివర్సిటీ ఆటల్లో కాకతీయ యూనివర్సిటీకి సంబంధించిన మహిళలకు కూడా పాల్గొనే అవకాశం లభించింది. ఈ నిర్ణయానికి సహకరించిన యూనివర్సిటీ స్పోర్ట్స్ సెక్రటరీకి టీ.ఎఫ్.ఐ. టైక్వాండో అసోసియేషన్ తరఫున సెక్రటరీ ప్రవీణ్, మాస్టర్ ఎండీ అబ్బాస్ మరియు టైక్వాండో విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముత్యాలమ్మ గుడి వద్ద ఆందోళనపై కేసులు నమోదు

**కార్పొరేటర్ కొంతం దీపికపై కేసు నమోదు**



**వారధి న్యూస్, సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ కుమ్మరి గూడ లో శ్రీ ముత్యాలమ్మ ఆలయం వద్ద ఆందోళన కారకమైన వ్యక్తుల పై మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. అక్కడ జరిగిన ఆందోళనకారుల సీసీ ఫుటేజ్ పరిశీలించి వీరి పై కేసు నమోదు చేశామని తెలిపిన మార్కెట్ పోలీసులు. స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికా మొదటి ముద్దాయిగా, ఏ -2 ప్రశాంత్, ఏ -3 ఆర్ఎస్ఎస్ కిరణ్, కంటోన్మెంట్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పోటీ చేసిన వంశీ తిలక్ ఏ -4 తో పాటు శరత్ ఠాగూర్, రామ్ రెడ్డి,కిషన్, శివరాం పై కేసు నమోదు చేసినట్టు మార్కెట్ పోలీసులు తెలిపారు.

# పాఠశాలలో తాగునీటి శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ మేఘారెడ్డి

**వారధి న్యూస్,పెబ్బేరు:** శ్రీరంగాపురం మండలం షేర్ పల్లి గ్రామంలోనీ పాఠశాలలో శుద్ధ జల కేంద్రాన్ని ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ప్రారంభించారు. షేర్ పల్లి గ్రామానికి చెందిన నాగరాజు తన సొంత నిధులతో పాఠశాలలో విద్యార్థుల కోసం శుద్ధ జలం ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చి నెలకొల్పడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ, దాన గుణం ఉన్న వ్యక్తులు గ్రామ అభివృద్ధి కాంక్షించే యువకులు ఉన్న గ్రామం ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుందని అయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని క్రమంలోనే "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ కు శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. పాఠశాలలో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేసిన నాగరాజును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా గ్రామస్తులకు సైతం తాగునీటి శుద్ధ జలాన్ని అందించేందుకు సహకరిస్తానని ముందుకు వచ్చిన ఆయనను ఎమ్మెల్యే సన్మానించారు.కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు భారతి, ఎంపీడీవో రవి నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మండల నాయకులు శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మూసి పునర్జీవనం కొరకై సన్నాహక సమావేశం

**మూసి ప్రక్షాళన చెస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లా కు మేలు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెలు**

**వారధి న్యూస్, బోడుప్పల్ :** ఈ రోజు హైదరాబాద్ బోడుప్పల్‌లో ఎస్. వి.ఎం.గ్రాండ్ హోటల్ ల్ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు అధ్యక్షతన జరిగిన మూసి పునర్జీవన సన్నాహక సమావేశం, తుంగతుర్తి నియోజకవ ర్గంలో శాలిగౌరారం, అడ్డగూడూరు, మోత్కూ ర్, నాగారం, తిరుమలగిరి,ముఖ్య నాయకులు ప్రజ ప్రతినిధులతో కలిసి నిర్వహించిన సమావేశంలో, ఎమ్మెల్యే సామెలు మాట్లాడుతూ... మూసి ప్రక్షాళన సుందరికిరాణ కావాలని మూసి ప్రక్షాళనను ప్రజలు కోరుకుం టున్నారని, మూసి ప్రక్షాళన చెస్తే ఉమ్మడి నల్గొండ జిల్లా కు మేలు జరుగుతుందని అన్నారు.తుంగతుర్తి



నియోజకవర్గన్ని రానున్న రోజుల్లో వ్యవసాయం, విద్యా, వైద్యం,అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే మందుల సామెలు అన్నారు. ఈ సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం పాల్గొన్నారు.

# వివాహితను వేధించిన యువకుడికి వారం రోజులు జైలు

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట యువకుడు చౌడవోని సాయిరాం నాగర్ కర్నూల్ మండలం కి చెందిన వివాహిత(27) ను వేధించిన ఘటన వెలుగులోకి వచ్చింది. గత కొన్ని రోజులనుండి నిరంతర వేధింపులు భరించలేక ఆమె షీ టీమ్‌ను ఆశ్రయించింది. సాయిరాం తరచూ కొత్త నంబర్లతో లైంగిక వేధింపులు చేస్తున్నట్లు షీ టీమ్ పోలీసుల నిర్ధారణలో తేలింది.షీ టీమ్ అధికారులు విజయలక్ష్మి ఎఎస్సై, వెంకటయ్య హెడ్ కానిస్టేబుల్ సిబ్బంది చొరవతో అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేశారు. న్యాయస్థానంలో హాజరుపరిచిన సాయిరాంకు 2వ తరగతి న్యాయమూర్తి వారం రోజుల జైలు శిక్ష విధించినట్టు నాగర్ కర్నూల్ ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారి, అదనపు ఎస్పీ సి హెచ్ రామేశ్వర్ మీడియాకు వెల్లడించారు. గతం లోనూ సాయిరాం పై ఈవ్ టీజింగ్ చేసిన కేసు ఉందని ఇది రెండవసారి అని తెలిపారు. ఎవరైనా మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆకతాయిలను ఆయన హెచ్చరించారు.



# లింగాల ఎస్సై జగన్ పై బదిలీ వేటు

**వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో :** జిల్లాలోని లింగాల పోలీస్ స్టేషన్ లో ఇటీవల ముగ్గురు యువకులకు చిరో ముండనము చేసిన ఘటనలో లింగాల ఎస్సై జగన్ పై పోలీసు ఉన్నత అధికారులు శాఖా పరమైన చర్యల కు ఉపక్రమించారు. ఎస్సై జగన్ ను వనపర్తి జిల్లా హెడ్ క్వార్టర్‌కు విఆర్‌కు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీచేశారు.

# పాక్ సో చట్టంపై అవగాహన

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** విద్యార్థినులు ,మహిళలలు వేధింపులకు గురైతే ధైర్యంగా ముందుకు వచ్చి షీటీం ని సంప్రదించి పిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యాంగ ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ అన్నారు. మంగళవారం నాగనులు కె జి బి వి లో మహిళ ల రక్షణ మరియు పాక్ సో చట్టంపై అవగాహనా సదస్సును నిర్వహించారు



# వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా మద్దెల కృష్ణ బాధ్యతలు

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా మద్దెల కృష్ణ నేడు బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఈ స్థానంలో ఉన్న సీఐ నాగభూషణంరావు హైదరాబాదు బదిలీ కాగా, ఆయన స్థానంలో కృష్ణ నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం నూతన సీఐ కృష్ణ వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ, సీఐ మద్దెల కృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ, విధుల్లో



అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి పట్టణ ఎస్సైగా హరి ప్రసాద్

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి పట్టణ నూతన ఎస్సైగా బి. హరి ప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గిరిధర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ, నూతన ఎస్సై హరి ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. విధుల్లో అంకిత భావంతో పనిచేసి, జిల్లా పోలీస్ ప్రతిష్టను మరింత పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజా సింగ్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయాన్ని ఎమ్మెల్యే రాజాసింగ్ దర్శించుకున్నారు . సంఘటన జరిగే ఇన్ని రోజులు అయిన తర్వాత ఎట్టకెళ్ళ మంగళవారం సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడికి రావడానికి పోలీసులు అనుమతించారుని తెలిపిన ఎమ్మెల్యే రాజాసింగ్. ఎవరికి లేని ఆకాంక్షలతో తమకు పెట్టి ఇప్పుడు అమ్మవారిని దర్శించుకునే అవకాశం కల్పించారని తెలిపారు. తమ హిందువుల పై, పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టవద్దని పోలీసులను కోరినట్టు తెలిపారు. పూర్తి విచారణ జరిపిన తర్వాత స్టేట్ మెంట్ ఇస్తే బాగుం టుంది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు.



# రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ శివసేనరెడ్డిని కలిసిన నెల్లుట్ల యువకులు

**వారధి న్యూస్, జనగామ :** రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి అఫ్ తెలంగాణ చైర్మన్ జనగామ జిల్లా కేంద్రానికి రావడంతో, లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన యువజన నాయకులు మర్యాద పూర్వకముగా కలిసి సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తకొండ గంగాధర్, ఇటుకలా జాస్లీన్,గొరిగే రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## అర్చకులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, హెల్త్ కార్డులు ఇవ్వాలి లక్ష్మీకాంతాచార్యులు

వారధి న్యూస్, పెబ్బేరు: మన ఊరు మన గుడి మన అర్చకుడు కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రామమ్మపేట గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం దూప దీప నైవేద్య అర్చకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో దూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు పి. వి. లక్ష్మీకాంతాచార్యులు మాట్లాడుతూ జిల్లాలో అర్చకులు అందరూ కూడా ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారనీ అన్నారు. ధూప దీప నైవేద్య పథకం కింద ఉన్న అర్చకులు అందరికి దేవాలయం దగ్గరలోనే ప్రతి అర్చకుడికి డబల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించాలని, కనీస వేతనం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ధూప దీప నైవేద్యంలో ఉన్న అర్చకులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రవీందర్ రావు, కోశాధికారి ఎం బాల లింగయ్య, కార్యదర్శి విరాట చార్యులు, శ్రీహరి చారి, సలహాదారులు లక్ష్మీకాంత, పెబ్బేరు మండల ఇన్చార్జి నవీనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## 29న రైతాంగ నిరసన సదస్సు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో



వారధి న్యూస్, వనపర్తి :మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో అక్టోబర్ 29న రైతాంగ ప్రజల కోసం భారీ నిరసన సదస్సు జరగనుంది. వేలాదిమంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు నిలబెట్టకపోవడంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేయనున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట సీనియర్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు హాజరు కానున్నారు. సదస్సులో మాట్లాడిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రైతులకు ఋణ మాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాలను అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు. రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ప్రజాసంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధిగా వ్యవహరించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ నిరసన సదస్సులో కాంగ్రెస్ హామీలు, ప్రతిమహిళకు రూ.2500 ఆర్థిక సహాయం, యువతులకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మితో పాటు ఒక తోలం బంగారం, రూ.4000 పింఛన్లు, నిరుద్యోగ భృతి, కేసీఆర్ కిట్ వంటి పథకాలు అమలు చేయకపోవడంపై ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. మంగళవారం జరిగిన నియోజకవర్గ నాయకుల సమావేశంలో ఫోన్ ద్వారా మాట్లాడిన హరీష్ రావు, నిరంజన్ రెడ్డి నాయకత్వం మీకు అదృష్టమని, ఆయన హయాంలో నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు జరిగాయని ప్రశంసించారు. 29న జరగబోయే రైతు సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, బి.లక్ష్మయ్య, రఘురామ రావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరం దేవాలయ అభివృద్ధికి పాటుపడండి



- **సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ**

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: శ్రీశైల పుణ్యక్షేత్రనికి ఉత్తర ద్వారంగా ప్రసిద్ధి చెందిన శ్రీ ఉమమహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ భీరం మాధవరెడ్డి అధ్యక్షతన మంగళవారం పాలకమండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిబియం ట్రస్ట్ చైర్ పర్సన్ డా.వంశీకృష్ణ సతీమణి డా.అనూరాధ ముఖ్య అతిథిగా పాల్గొని దేవస్థాన అభివృద్ధి పనులు మరియు దేవాలయం వద్ద ఉన్నట్టువంటి సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు దేవాలయం దినదినాభివృద్ధి చెందాలని అందుకు పాలకమండలి చైర్మన్ పాలకమండలి సభ్యులు నిరంతరం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస రావు, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బలిజపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుల నిరసన

వారధి న్యూస్, వనపర్తి : తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, జడ్.పి.హెచ్.ఎస్ బలిజపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, పెండింగ్ లో ఉన్న 5 డీఏలు 17.29%, పి ఆర్ సి, మరియు ఇతర ఆర్థిక బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ, 2022 జూలై నుండి జూలై 2024 వరకు రాష్ట్ర ప్రభుత్వం 5 డీఏలను చెల్లించలేదని, గత ప్రభుత్వం మూడు డీఏలు పెండింగ్ లో ఉంచినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం రెండు డీఏలను పెండింగ్ లో ఉంచడం బాధాకరమని తెలిపారు. అదేవిధంగా పిఆర్సి కాల పరిమితి ముగిసినా ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని, ఇతర ఆర్థిక పరమైన బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మంజులత, పిఆర్టియు నాయకులు, యూటీఎఫ్ నాయకులు సహా వేణుగోపాల్ రెడ్డి, సునీత, నలిని, చంద్రశేఖర్, సురేందర్, కవిత, గోవిందు, శేఖర్, కురుమయ్య, రమేష్ చారి, మల్లేష్, నిరంజన్ గౌడ్, బాలరాజు, వసంత, సత్యనారాయణ, సాబేర్, అనిల్ కుమార్, జయంతి, అర్జున్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాల్లో తల్లులకు అవగాహన



వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి : జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని తాటిపల్లి సెక్టార్ వెల్దుర్తి ,బావజీపేట అంగన్ వాడి కేంద్రాల్లో రూరల్ సూపర్వైజర్ లావణ్య ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సఖి- 181, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ - 1093 లతో పాటు అటల్ పెన్షన్ యోజన,కిశోర బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలల్లో గర్భిణీలు ,బాలింతలకు నిర్వహించబడే ఆరోగ్యలక్ష్మి,3 నుండి 6 సంవత్సరాల వయసు గల పిల్లలకు ప్రీ స్కూల్ కార్యక్రమాలపై వివరించారు. 7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలందరికీ ఇచ్చే టేక్ హోమ్ రేషన్, అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించబడే పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్యక్రమంలో 0 నుంచి 5 సంవత్సరాల వరకు పిల్లల ఎత్తు,బరువు, జబ్బ చుట్టు కొలత వంటి అంశాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించారు. తల్లులు వారి యొక్క పిల్లలు పెరుగుదల పర్యవేక్షణలో ఏ విధంగా ఉన్నారో తెలుసుకొని తీసుకోవలసిన పోషకాహార, ఆరోగ్య చికిత్స ల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ హిమశ్రీ , చైల్డ్ లైన్ సూపర్ వైజర్ అన్నపూర్ణ , మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్,ఉపాద్యాయులు రజిత ,సరస్వతి, జ్యోత్స్న, శ్రీదేవి,అజయ్, అంగన్వాడీ టీచర్స్ నీరజ,గంగజమున ,ఆయాలు ,గర్భిణీలు తల్లులు,పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## 20వేలు లాంఛం తీసుకుంటు పట్టుబడ్డ మున్సిపల్ కమిషనర్

వారధి న్యూస్, పెబ్బేరు:పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ ఆదిశేషులు ను మంగళవారం ఏసీబి అధికారులు దాడులు నిర్వహించి రూ .20,000 లను లంచం తీసుకుంటుండగా అడ్డుపడ్డారు. మహబూబ్ నగర్ జిల్లా ఎసిబి అడిషనల్ ఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు మున్సిపాలిటీలో జనరల్ ఫండ్స్ నుండి 2023 లో కాంట్రాక్టర్ ఒక్కొక్క పని 83,930 మూడు పనులు చేయగా అట్టి పనులకు దాదాపు రెండు లక్షల యాభై వేల రూపాయలకు పైగా రావలసి ఉండగా అతని బిల్లులకు చేయడానికి కమిషనర్ 25000 డిమాండ్ చేయగా చివరికి 20వేలతో ఒప్పుకోవడం జరిగిందనీ తెలిపారు. వివరాలను కాంట్రాక్టర్ ఏసీబి అధికారుల దృష్టికి తీసుకుపోగా అధికారులు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో దాడులు నిర్వహించి రెడ్ హ్యాడెడ్ గా పట్టుకోవడం జరిగిందనీ తెలిపారు. హైదరాబాదులోని కమీషనర్ అదిశేషు ఇంట్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నట్లు అయన తెలిపారు. హైదారాబాద్ నాంపల్లి కోర్టులో ఆదిశేషును హాజరు పరుస్తున్నట్లు ఏసీబి అడిషనల్ ఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ తెలిపారు.

## ఎస్ ఆర్ శంకరన్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి



- **నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్**

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: జిల్లా కేంద్రంలో ఎస్ శంకరన్ జయంతి జయంతి మరియు స్వేరోస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా స్వేరో నాయకులు శంకరన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ స్వేరోస్ జిల్లా అధ్యక్షులు బండమీది కృష్ణ మాట్లాడుతూ ఎస్ ఆర్ శంకరన్ 1984 లో పేద వర్గాల కోసం సాంఘిక సంక్షేమ స్కూల్లు మరియు హాస్టల్స్ ను ప్రారంభించారు, తమిళనాడులో జన్మించిన ఎస్ ఆర్ శంకరన్ కలెక్టర్ గా దేశానికే ఆదర్శంగా నిలిచారు, వెట్టిచాకిరి నిర్మూలన కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఎస్ఆర్ శంకరన్ జీవిత చరిత్ర ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్, జాయింట్ సెక్రెటరీ బాబు రాము, అంతటి ఆనంద్,చంద్రకంటి బాలకృష్ణ, తోడుకుర్తి అంజి,అన్వేష్, శ్రీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## బొటానికల్ గార్డెన్ ను సందర్శించిన వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు

వారధి న్యూస్, జడ్చర్ల : స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్ ని అనుబంధం గా ఉన్న జీవవైవిధ్య పరిశోధనా మరియు విద్యాకేంద్రం ను స్థానిక శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు 60 మంది మంగళవారం సందర్శించడం జరిగింది. గార్డెన్ లోని వివిధ భాగాలను గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య చూపించి వివరించారు. ఔషధ మొక్కల ప్రాముఖ్యత ను, అంతరించిపోతున్న మొక్కల ఔచిత్యాన్ని, అలంకరణ మొక్కలైన లిప్స్టిక్ ట్రీ మొదలైన వాటిని చూపించి వివరించారు. విద్యార్థిని లు అక్కడికక్కడే సహజ సిద్ధమైన లిప్స్టిక్ ను వాడి ఆనందపడ్డారు. బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ లో ఉన్న పాములను, అక్కడ భద్రపరచిన అతిపెద్ద పాము కుబుసాన్ని గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన తెలంగాణ రాష్ట్ర హెర్బేరియం ను సందర్శించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. జడ్చర్ల లోనే ఇంత అద్భుతంగా ఉన్న గార్డెన్ విషయ పరిజ్ఞానం పెంచే గార్డెన్ ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య మాట్లాడుతూ ఈ కళాశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్ తో పాటు అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన హెర్బేరియం, రీసెర్చ్ లాబ్ ఉండటం ఈ కళాశాల ప్రత్యేకత అని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే బయాలజీ సబ్జెక్ట్ లో అత్యున్నత స్థాయికి వెళ్ళవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద మాట్లాడుతూ విద్యార్థులు అందరూ చక్కడా చదువుకుని భవిష్యత్ లో ఇదే కళాశాలలో డిగ్రీ చేయాలని తెలిపారు. వైష్ణవి కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ మా విద్యార్థులతో సహా తెలంగాణ బొటానికల్ గార్డెన్ సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య, వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద, వైష్ణవి కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల స్కూల్ బస్సుపై చర్యలు తీసుకోవాలి



- **ఆర్టీఓకు వినతి పత్రం ఇచ్చిన టీజీవిపి విద్యార్థి నాయకులు**

వారధి న్యూస్, జనగామ : జనగామ పట్టణంలోని కొద్దిరోజుల ముందు ఓ ప్రయివేట్ స్కూల్ బస్సు కింద పడి విద్యార్థి మృతి చెందిన ఘటన మరువక ముందే, ఆదర్శ పాఠశాల స్కూల్ కి సంబందించిన బస్సులో సెక్యూరిటీ లేకుండా ఓవర్ లోడుతో స్కూల్ పిల్లలని తీసుకెళ్తూన్నారు, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలని ఆర్టీఓ కి తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్రనాయకులు పిట్టల సురేష్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్ లు వినతి పత్రం అందజేశారు.



## నిద్రపోయే ముందు

# వాటర్ తాగవచ్చా?

నీరు ప్రతి ఒక్కరికి జీవనాధారం. ఎక్కువగా నీరు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. డ్కెలీ సరిపడా నీరు తాగడం వల్ల సగం అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చని నిపుణులు చెబుతుంటారు. నీరు తాగడం వల్ల జీవక్రియ ఆరోగ్యంగా ఉండటంతో పాటు శరీరంలోని భాగాలకు కూడా ఆక్సిజన్ సరిగ్గా లభిస్తుంది. ముఖ్యంగా ఉదయం లేచిన వెంటనే గ్లాసు గోరువెచ్చని నీరు తాగితే రోజంతా యాక్టివ్‌గా ఉండటంతో పాటు ఆరోగ్యంగా ఉంటారు. కానీ చాలా మంది పనిలో బిజీ అయిపోయి తక్కువగా వాటర్ తీసుకుంటారు. రోజులో ఏ సమయంలో అయిన నీరు తీసుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారు. కొందరు రోజంతా వాటర్ ఎక్కువగా తాగకుండా నిద్రపోయే ముందు తాగుతుంటారు. అయితే నిదపోయే ముందు నీరు అధికంగా తాగడం అసలు ఆరోగ్యానికి మంచిదేనా? అనే సందేహంలో పడుతుంటారు. ఇంతకీ నిద్రపోయే ముందు నీరు తాగవచ్చా? తాగితే ఏమవుతుందో ఈ స్టోరీలో తెలుసుకుందాం. నిద్రపోయే ముందు నీరు తాగడం వల్ల బాడీ హైడ్రేట్‌గా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఎవరైతే డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతున్నారో వారు నిద్రపోయే ముందు నీరు తాగడం వల్ల బాడీకి మంచి జరుగుతుంది. అలాగే నిద్రపోయే ముందు నీరు తాగడం వల్ల ఉదయం లేచిన వెంటనే శరీరంలోని వ్యర్థాలు మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతాయి. అంతే కాకుండా మలవిసర్జన కూడా ఫ్రీగా అవుతుంది. కొందరు ఎక్కువ ఒత్తిడికి, ఆందోళనకు గురవుతుంటారు. ఇలాంటి వారు నిద్రపోయే ముందు నీరు తాగడం వల్ల వీటి నుంచి విముక్తి పొందుతారు. అలాగే మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అయితే చల్లని నీరు కంటే గోరువెచ్చని నీరు నిద్రపోయే ముందు తాగితే ఆరోగ్యానికి ఇంకా మంచిది. వేడి నీరు జీర్ణక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో బాగా ఉపయోగపడుతుంది. నిద్రపోయే ముందు నీరు తాగడం వల్ల ప్రయోజనాలే కాదు.. నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు అంటున్నారు. పడుకునే ముందు అధికంగా నీరు తాగడం వల్ల ఎక్కువగా మూత్రానికి వెళ్లాల్సి వస్తుంది. దీంతో పదే పదే లేవడం వల్ల నిద్రకు భంగం కలుగుతుంది. హాయిగా పడుకున్న తర్వాత నిద్రకు ఆటంకం కలిగితే మానసిక సమస్యలు వస్తాయని నిపుణులు అంటున్నారు. దీంతో నిద్రలేమి వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. నిద్ర సరిగ్గా లేకపోతే గుండె పోటు వచ్చే ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి నిద్రకు ఆటంకం కలిగించే విధంగా అధికంగా నీరు తాగవద్దు. నిద్రపోయే గంట ముందు నీరు తాగితే మూత్ర విసర్జనకు అంత ఇబ్బంది ఉండదు. అయితే నిద్రపోయే ముందు గ్లాసు వరకు నీటిని తీసుకోవడం మంచిది. అవసరమైతే పండ్లు రసాలు వంటివి తాగితే ఇంకా ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. నిద్రపోయేటప్పుడు జ్యూస్ తాగడం వల్ల యంగ్ లుక్‌లో కనిపిస్తారు.

# ఉసిరిరసంతో



# మధుమేహానికి చెక్



ఆరోగ్యానికి ఉసిరి ఎంతో మేలు చేస్తుంది. దీనిని డ్కెలీ డ్కెట్‌లో చేర్చుకోవడం వల్ల బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతుంటారు. రోజూ ఉసిరి కాయను తినడం వల్ల ఆరోగ్యం మెరుగు పడటంతో పాటు జుట్టు, చర్మం ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఉసిరిలో ఎన్నో ఔషధ పోషకాలు కూడా ఉన్నాయి. ఇవి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా శరీర ఆరోగ్యాన్ని కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే సీజనల్‌గా ఈ ఉసిరి ఎక్కువగా దొరుకుతుంది. ముఖ్యంగా ఈ సీజన్‌లో అయితే మార్కెట్లో తాజా ఉసిరికాయలు లభిస్తాయి. కొందరు ఉసిరితో పచ్చళ్లు కూడా చేసి పెట్టుకుంటారు. వీటిని తినడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని భావిస్తారు. అయితే ఉసిరి కాయను డ్కెరెక్ట్‌గా తినడమే కాకుండా వీటితో జ్యూస్ చేసి కూడా తాగుతుంటారు. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయట. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి ఈ జ్యూస్ బాగా ఉపయోగపడుతుంది. మరి మధుమేహులు ఈ జ్యూస్ తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఈ రోజుల్లో చాలామంది మధుమేహంతో ఇబ్బంది పడుతున్నారు. దీని బారిన పడితే ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే కొన్ని సార్లు మరణం కూడా సంభవించే అవకాశం ఉంటుంది. దీని బారిన పడిన వారు ముఖ్యంగా ఆహార విషయంలో అయితే చాలా అనిగి మనిగి ఉండాలి. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాలు మాత్రమే తీసుకోవాలి. స్వీట్లు, కొన్ని పండ్లు, తీపి పదార్థాల జోలికి అసలు వీరు పోకూడదు. అయితే మధుమేహం ఉన్నవారు ఉసిరి రసాన్ని తాగితే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. రోజూ ఉదయం పూట ఉసిరి రసాన్ని తాగితే మధుమేహులకు మంచి ఫలితం ఉంటుందట. అయితే ఈ ఉసిరి జ్యూస్‌లో పసుపు, తేనె కలిపి తాగితే ఇంకా ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు. కేవలం మధుమేహులకు మాత్రమే కాకుండా గుండె ఆరోగ్యానికి కూడా ఉసిరి జ్యూస్ సాయపడుతుంది. డ్కెలీ ఉసిరి రసం తాగడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. జ్వరం, దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి విముక్తి కల్పిస్తుంది. ఆస్తమా ఉన్నవారికి ఉసిరి బాగా ఉపయోగపడుతుంది. అయితే కేవలం వీటికే కాకుండా జుట్టు, చర్మ ఆరోగ్యానికి కూడా ఉసిరి బాగా పనిచేస్తుంది. ఈ ఉసిరి ప్యాక్‌ను జుట్టుకు అప్లై చేస్తే జుట్టు మృదువుగా తయారవుతుంది. ఉసిరి కాయలను ఎండలో ఎండబెట్టి పౌడర్ చేసుకుని నిల్వ ఉంచుకోవాలి. ఈ పౌడర్‌ను తలకు పట్టిస్తే జుట్టు నిగనిగలాడుతుంది. అలాగే ఉసరి కాయలను తిన్నా లేదా జ్యూస్ తాగిన చర్మం కూడా మెరుగుపడుతుంది. ఉసిరి రసంలో ఎక్కువగా విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ప్రధాన పాత్ర వహిస్తాయి. కాబట్టి సీజనల్‌గా దొరికనప్పుడు అయిన కూడా ఉసిరిని డ్కెలీ తినడం ఆరోగ్యానికి మంచిది.



పిల్లలు మంచి పద్ధతిలో ఎదగడంలో, మంచి సంస్కారం పొందడంలో కుటుంబ సభ్యుల పాత్ర ఎంతో కీలకం. పిల్లలు తల్లిదండ్రుల నుండి మాత్రమే కాకుండా కుటుంబ సభ్యులందరి నుండి ఏదో ఒక గుణాన్ని నేర్చుకుంటారు. ముఖ్యంగా ఇంట్లో పెద్దలు ఉంటే అది ఒక విధంగా ఆశీర్వాదం లాంటిదే. పిల్లలకు మంచి సంస్కారాన్ని అందించడంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయి. తాతయ్యలతో పెరిగే పిల్లలు ఖచ్చితంగా వారి నుండి కొన్ని లక్షణాలను నేర్చుకుంటారు, అవి ఏమిటో తెలుసుకుందాం. సీనియర్ సిటిజన్లు మనంత చదువుకోకపోయినా జీవితానుభవం కొండంత కలిగి ఉంటారు. అతను జీవితంలోని ఏడు పతనాలను చాలాసార్లు చూశాడు , ఎదుర్కొన్నాడు. ఈ పరిస్థితుల్లో వారికి ఉండే ధ్కెర్యం, నిజాయితీ, సహనం వంటి లక్షణాలను కూడా పిల్లలు తమ జీవితానుభవాల నుంచి నేర్చుకుంటారు. ఖాళీ సమయం దొరికినప్పుడు టీవీ, మొబ్కెల్ ఫోన్లలో ఎక్కువ సమయం కేటాయిస్తాం. కానీ మా తల్లిదండ్రులు తమ ఖాళీ సమయాన్ని తోటలో, వంట చేస్తూ, సంగీతం వింటూ గడుపుతారు. తాతముత్తాతల ఈ గుణాలను చూసి మనవాళ్ళు వారిని అనుకరించడం మొదలు

# ఈ ఆలోచనలను పెద్దలు పిల్లలకు నేర్పించవచ్చు..!

పెడతారు. జీవితం కేవలం మొబ్కెల్ ఫోన్ మాత్రమే కాదని పిల్లలు తమ పెద్దల నుండి నేర్చుకుంటారు. మీ ఇంట్లో పెద్దలు ఉంటే, మీరు వారిని పట్టించుకోకూడదు లేదా పట్టించుకోకూడదు. పిల్లలు ఈ ప్రవర్తనలను వారి తల్లిదండ్రుల నుండి నేర్చుకుంటారు. తరువాత, మీరు పెద్దయ్యాక, పిల్లలు మీతో అలాగే ప్రవర్తించవచ్చు. కాబట్టి మీరు వారి పెద్దల పట్ల శ్రద్ధ వహిస్తున్నప్పుడు మీ పిల్లలను ఎలా చూసుకోవాలి? వృద్ధాప్యంలో మన తల్లిదండ్రులను ఎలా చూసుకోవాలి? దాని గురించి పాఠం నేర్చుకోండి. పిల్లలకు మంచి సంస్కారాన్ని అందిస్తుంది. పని నుంచి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు పిల్లలతో ఎక్కువ సమయం గడిపే ఓపిక ఉండదు. కానీ వాళ్లతో పోలిస్తే తాతయ్యలకు ఓపిక ఎక్కువ. ప్రేమ ప్రాముఖ్యత అందరికీ తెలిసిందే. కృతజ్ఞతతో జీవితాన్ని ఎలా గడపాలనే గుణాన్ని కలిగి ఉంటారు. పిల్లలు ఇవన్నీ పెద్దల దగ్గర నేర్చుకుంటారు. మన గత తరాలు ఎన్నో చారిత్రాత్మక సంఘటనలకు సాక్ష్యంగా ఉన్నాయి. వారికి దశాబ్దాల క్రితం నాటి కథలు తెలుసు. పిల్లలు తమ తాతయ్యలతో ఉన్నప్పుడు, వారు తమ మనవళ్లకు ఈ కథలను చెబుతారు. దీనివల్ల పిల్లలకు చరిత్రపై అవగాహన పెరుగుతుంది. కాలం గడుస్తున్న కొద్దీ మనమందరం ఆధునిక యుగంలోకి వెళ్తున్నాం. కానీ మన ముందు తరాలు ఇప్పటికీ సంప్రదాయాలను కొనసాగిస్తున్నారు. మా కుటుంబ సంస్కృతి , సంప్రదాయాలు మా తల్లిదండ్రులకు బాగా తెలుసు. అందువలన తాతలు తమ మనవళ్లకు వీటిని నేర్పిస్తారు. దీనివల్ల మన సంప్రదాయాలను తర్వాతి తరానికి అందించవచ్చు.

# యుక్తవయస్సు వచ్చిన కొడుకుపట్ల తల్లి వైఖరి ఇలా ఉండాలి..!



పిల్లలు పెరిగి పెద్దవార్తె వెళ్లిపోతారు. మన కళ్లముందే ఎదుగుతున్న పిల్లలను చూస్తుంటే.. ఛాతీ వరకు పెరిగే సరికి పిల్లలు ఇంత త్వరగా ఎదిగిపోయారేమో అనిపిస్తుంది. యుక్తవయస్సు శారీరకంగా , మానసికంగా మారుతుంది. అందువల్ల, వయస్సు వచ్చిన కొడుకు విషయంలో తల్లి చాలా జాగ్రత్తగా ఉండాలని , ఆమె ఎలా ప్రవర్తించాలో చాణక్యుడు సలహాలు ఇచ్చాడు. యుక్తవయసులో ఉన్న కొడుకును పెంచేటప్పుడు జాగ్రత్తగా ఉండటం ముఖ్యం. చిన్న విషయాలకు అమ్మ తిట్టడం, కొట్టడం వంటివి చేయకూడదు. ఈ కుటుంబంలో తనకు కూడా ముఖ్యమైన స్థానం ఉందని భావించే విధంగా ఇంటి వాతావరణం ఉండాలి. పిల్లల విషయంలో జాగ్రత్తలు అతిగా ఉండకూడదు. ప్రేమించడం నిజం, కానీ ఈ సమయంలో అది విచక్షణతో వ్యవహరించాలి. కొడుకు ఏది అడిగినా ఇవ్వడం సరికాదు. తక్కువ డబ్బుతో పిల్లలకు వస్తువులు ఇచ్చినా పిల్లలకు ఎంత ఖర్చవుతుందో అర్థం కావడం లేదు. ఆ సమయంలో ఏది అవసరమో అది ఇవ్వడం మంచిదని చాణక్యుడు చెప్పాడు. టీనేజ్ కొడుకు దగ్గర పడుకోవడం సరికాదు. ఈ విషయంలో జాగ్రత్త అవసరం. తల్లిదండ్రులు తమ కొడుకుకు డబ్బులు ఇవ్వడం సరికాదు. పాఠశాల వయస్సులో అతని స్నేహితులను , వారి ప్రవర్తనను తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఛాతీ ఎత్తుకు ఎదిగిన కొడుకు ముందు భార్యాభర్తలు సరసాలు ఆడకూడదు. దీని వల్ల కొడుకు మనసు చంచలంగా మారే అవకాశం ఉంది. ఇలా కూడా చేస్తే తప్పేంటి అనే ఫీలింగ్ లో కొడుకు దారి తప్పిన సందర్భాలు ఎక్కువే అని చెప్పొచ్చు. ఎదిగిన కొడుకు ముందు తల్లిదండ్రులిద్దరూ గొడవ పడటం సరికాదు. పిల్లల ముందు ఒకరినొకరు తిట్టుకోవడం వల్ల తల్లిదండ్రులు బాధపడతారు. కానీ మీ గొడవలు మీ కొడుకు పెళ్లి విషయంలో చేదుగా అనిపిస్తాయి. కొడుకును చదివించాలనుకుంటే వీల్కెనంత వరకు చదివించండి. పిల్లల చదువు విషయంలో ఏ కారణం చేతనూ అడ్డుకోకూడదు. చదువులు సగంలో ఆపేస్తే పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుంది. అందువల్ల పిల్లలను విద్యారంగంలో , ఆసక్తిలో పాల్గొనేలా ప్రోత్సహించమని చాణక్యుడు చెప్పాడు. కొడుకు తన సొంత హోదాలో ఉన్న అమ్మాయిని వివాహం చేసుకోవడం మంచిది. చాలా ధనవంతుడు లేదా చాలా పేద ఇంటి నుండి కోడలిని వివాహం చేసుకోవడం సరికాదు. ధనిక కుటుంబానికి కోడలిగా వస్తే ఆమెను హ్యాండిల్ చేయడం కష్టం. అదీకాక ఆ ఇంటిలోని స్త్రీ నిరుపేద అయితే ఆమె కుటుంబాన్ని నువ్వు చూసుకోవాలి. కాబట్టి ఈ విషయంలో కొడుకు అభిప్రాయం అడగడం మంచిది.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



# మద్యం ఆదాయ మత్తులో ప్రభుత్వాలు !

ఉమ్మడి ఎపిలోని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యాన్ని ఆదాయంగా చూస్తు న్నాయే తప్ప..మరోటి కాదు. మద్య నిషేధంతో ప్రజలకు మేలు చేసే ఆలోచనలు తేకుండా పోతు న్నాయి. తమ ఎన్నికల హామీల అమలు, రాష్ట్రాన్ని నడిపేందుకు మద్యం ప్రధాన ఆదాయవనరుగా మారింది. ఈక్రమంలో మద్య నిషేధం కావచ్చు.. పరిమిత మద్యం విధానం కావచ్చు..అమలు కావడం లేదు. మద్యంతో సంసారాలు గుల్ల అవుతున్నాయి. ప్రజలు తాగుడుకు బానిసలు అవుతున్నారు. ఇవేవీ ప్రభుత్వం ఆలోచించ డం లేదు. ముఖ్యంగా యువత గుట్కా, మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి బానిసలు అవుతున్నారు. దీనినుంచి బయట పడే ఆలోచన చేయడం లేదు. నిజానికి మద్యాన్ని నియంత్రించాలి.అందరికీ అందుబాటు లో ఉంచకుండా చూడాలి. తాగుడు వల్ల కుటుంబాలు సర్వ నాశనం అవుతాయని, నేరాలు పెరుగు తాయ ని, ముఖ్యంగా మహిళలపై హింస పెచ్చరిల్లుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. నేపథ్యంలోనే మద్యనిషేధం, మద్యంపై నియంత్రణ వంటి డిమాం డ్లు ముందుకొచ్చాయి. మనకున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులరీత్యా ఇలాంటి సమాజ, కుటుంబ శ్రేయస్సుకు దోహదపడే మద్యం విధానాన్ని అనుసరిం చాలి. ఆదాయాన్ని పెంచుకోవటానికో, మద్యం ప్రియులను సంతృప్తి పరచటానికో, అనుయా యుల ఆదాయ వృద్ధికో మద్యం పాలసీ ఉ ండరాదు. కుటుంబ పోషణకే చాలీచాలని ఆదాయాలతో సతమతమ వుతున్న కోట్లాదిమంది పేదలూ, సామాన్యులూ ఉన్న సమాజం మనది. అలాంటి కుటుంబాలు మరింతగా దిగజారిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! మద్యపానాన్ని నిరుత్సాహపరిచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. కానీ అలా జరగడం లేదు. గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టే క్రమంలో మద్యం నియంత్రణపైనా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. దీనిని ఆదాయంగా చూడకుండా ప్రజల జీవితాలను గుల్ల చేసేదిగా చూడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లు పాలించిన జగన్ మద్యాన్ని సొంత ఆదాయవనరుగా చేసుకుని చీప్ లిక్కర్ అమ్మకాలతో వేలకోట్లు దండుకున్నారని విపక్ష టిడిపి, బిజెపిలు ఆరోపించాయి. మద్యం కొత్త బ్రాండ్లు వచ్చాయి. ఆదాయం దండిగా పెరిగింది. కానీ అభివృద్ధి మాత్రం జరగలేదు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో కూడా మద్యనిషేధమో లేదా పాక్షిక నిషేధమో ఎజెండాగ లేకుండా పోయింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్య విధానం తాగుడును మరింత ప్రోత్సహించేదిగా ఉండడం ఆందోళన కరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన విధానాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు చేసిన ప్రకటనలో నిజాయితీ కనిపించడం లేదు. నాణ్యత మాటల్లోనే కానీ, విధానంలో కనపడలేదు. పాత సిండికేట్ విధానాన్ని ఈ కొత్త పాలసీ మళ్లీ తెర మీదికి తెచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రయివేటు మద్యం షాపులను తీసుకురావడమంటేనే మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించటం అవుతుంది. అధికార పార్టీకి చెందిన వారే పోటీపడి మద్యం దుకాణాలు దక్కించుకున్నారు. దీనిని సిఎం చంద్రబాబు కూడా అంగీకరించారు. మద్యం వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి, పోటాపోటీగా అమ్మకాలను సాగించటానికి అవకాశం ఇచ్చినట్టవుతుంది. ఇలా వీధివీధినా మద్యం సులభంగా లభ్యం కావడం అనేది ఏ రకమైన అభివృద్ధి అన్నది ప్రభుత్వ పెద్దలు చెప్పాలి. ఇది ఓరకంగా ప్రజలను ఈ ఊబిలోకి లాగడమే తప్ప మరోటి కాదు. రెక్కాడితే కానీ డొక్కాడని వారు సంపాదించిన రోజువారీ కూలీని మద్యానికి తగలేస్తున్నారు. మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని, కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందే తప్ప ఆరోగ్యకర సమాజానికి బాటలు వేయడం లేదు. ఎన్నికల సమయంలో మద్య నిషేధమూ, నియంత్రణ ప్రచారాస్త్రాలు అయితే, 2024 ఎన్నికల వేళ రాష్ట్రంలో నాణ్యమైన మద్యం దొరకటం లేదన్న మద్యం ప్రియుల ఫిర్యాదు ఒక ప్రచారాంశంగా మారింది. నాణ్యమైన మద్యం, బ్రాండెడ్ మద్యం, తక్కువ ధరకు మద్యం అన్న హామీలను స్వయంగా చంద్రబాబే వినిపించారు. అధికారంలోకి వచ్చాక మద్యం మీద కూడా శ్వేతపత్రం ప్రకటించి, జగన్ ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. జగన్ మద్య నిషేధం తీసుకొస్తామని చెప్పి మోసగించారని, నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారంటూ ఘాటుగానే విమర్శించారు. ఈ క్రమంలో ఇప్పుడు మద్యం అమ్మకాలు పెంచాలి...ఆదాయం సమకూర్చుకోవాలన్న ధోరణిలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మద్యం ధరలు కొంత మేర తగ్గించటం, అమ్మకాల సమయాన్ని రాత్రి 9 నుంచి 10 గంటలకు పొడిగించటం, దాదాపు 4 వేల ప్రయివేటు మద్యం షాపులను ఏర్పాటు చేయటం తాము కనుగొన్న పరిష్కారా లుగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి దేశంలోనే అత్యధికంగా తాగుతున్న పురుషులున్న తెలంగాణా రెండోస్థానంలో ఉండడం సిగ్గుచేటు. ఇప్పుడు ఎపిలో కూడా మద్యం ప్రియులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరే ఛాన్స్ ఉంది. బ్రాండ్ మద్యాన్ని అంతటా అందుబాట్లోకి తేవటమే ఈ కొత్త పాలసీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. మొత్తానికి మద్యం విధానం అన్నది ప్రభుత్వాల మనుగడ కు అవసరం. ప్రధాన ఆదాయ వనరుగా మద్య ఆదాయం బలపడిం ది. అందుకే ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కుటుంబాల స్థితిగతులను పట్టించు కోవడంలేదు. మద్యం దుకాణాలు పరిమిత సంఖ్యలో ఉండడం, వాటిని ప్రభుత్వమే నిర్వహించటం, పరిమిత వేళల్లో పనిచేయడం, డ్రై డే పాటించటం వంటివి మద్యపానంపై నియంత్రణకు దోహదపడతాయి. గుజరాత్ తరవాత బీహార్‌లో ఇప్పుడు మద్య నిషేధం అమలవుతోంది. గతంలో ఉమ్మడి ఎపి రాష్ట్రంలోనూ మద్య నిషేధం అమలయ్యింది. మహిళలు పెద్దఎత్తున ఉద్యమించి మద్యనిషేధాన్ని అమలు చేయించు కున్నారు. కానీ కొన్ని కేసులు చూపి చంద్రబాబు నాయుడు దాని దుంపతెంచాడు. ఇప్పుడేమో తక్కువ ధరకే మద్యం విక్రయాలు జరుగుతాయని ప్రభుత్వం చెబుతోంది. గత ఐదేళ్లుగా అందుబాటులో లేని డిజిటల్ పేమెంట్స్ సైతం చేయవచ్చు. దాంతో నగదు చెల్లింపు సమస్యకు చెక్ పెట్టింది కూటమి ప్రభుత్వం. నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని మద్యం షాపు నిర్వాహకులను హెచ్చరించారు. మద్యం షాపులు గెలుచుకున్న వారు వచ్చే రెండేళ్లు నిర్వహణకు అనుమతి ఉంటుంది.

## గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే

# రూ. 1,11,11,111 రివార్డు

## కర్ణిసేన బహిరంగ ప్రకటన.. సోషల్ మీడియాలో వైరల్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 :** గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111 రివార్డు ఇస్తామంటూ కర్ణిసేన బహిరంగంగా ప్రకటించింది. క్షత్రియ కర్ణిసేన జాతీయ అధ్యక్షులు రాజ్ షేకావత్ ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం రాజ్ షెకావత్‌కు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లారెన్స్ బిష్ణోయ్‌ని ఎన్‌కౌంటర్ చేసిన పోలీసుకు కోటి 11లక్షల 11వేల 11వందల 11 రూపాయిల రివార్డ్ ఇస్తామని తెలిపారు. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి హత్యకు సూత్రధారుడు, పాత్రధారుడు లారెన్స్ బిష్ణోయ్ అంటూ రాజ్ షేకావత్ వీడియోలో పేర్కొన్నారు. అదే సమయంలో దేశ ప్రజలకు భయం లేని భారతదేశం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు భయం లేకుండా జీవించాలంటే లారెన్స్ బిష్ణోయ్ వంటి వ్యక్తులు ఉండకూడదని తెలిపారు. ప్రజలను భయపెట్టే వ్యక్తులతో దేశానికి ఎప్పుడూ ప్రమాదమేనన్నారు. బిష్ణోయ్ గ్యాంగ్ అరాచకాలు వెలుగులోకి రావడంతో ప్రస్తుతం కర్ణిసేన లారెన్స్ బిష్ణోయ్‌ను లక్ష్యంగా చేసుకుంది. ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతు న్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపుతోంది. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి గత ఏడాది డిసెంబర్5న



జైపూర్‌లో హత్యకు గురయ్యారు. ఆయన హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన గోల్డీ బ్రార్ బాధ్యత వహించాడు. ఈమేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గోగమేడిని రెండు మూడు సార్లు హెచ్చరించినా వినలేదని.. దీంతో కాల్చి చంపినట్లు గోల్డీ బ్రార్ సోషల్ మీడియాలో వెల్లడించాడు. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే పోలీసులకు కోటి రూపాయిల రివార్డు అందిస్తామంటూ కర్ణి సేనకు చెందిన రాజ్ షెకావత్ మాట్లాడారు. పలు కేసుల్లో దోషిగా ఉన్న లారెన్స్ బిష్ణోయ్ ప్రస్తుతం గుజరాత్‌లోని సబర్మతి జైలులో ఉన్నాడు. జైలు నుంచి పలు హత్యలకు బిష్ణోయ్ ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఈ ఏడాది అక్టోబర్ 12న ఎన్సీపీ నాయకుడు బాబా సిద్ధిఖీని హత్య చేశారు. హీరో సల్మాన్ ఖాన్‌ను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ చాలాసార్లు బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. ఎన్నో హత్యలకు కారకుడైన లారెన్స్ బిష్ణోయ్ ఎన్‌కౌంటర్ విషయాన్ని కర్ణిసేన తెరపైకి తీసుకువచ్చింది.లారెన్స్ బిష్ణోయ్ 1993లో పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా ధత్తరన్‌వాలిలో పుట్టాడు. ఇతడి తండ్రి హరియాణా పోలీస్ కానిస్టేబుల్. కృష్ణ జింకలను అమితంగా ఆరాధించే బిష్ణోయ్ వర్గానికి చెందిన లారెన్స్ చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో చదివే సమయంలో విద్యార్థి నాయకుడు. ఇదే క్రమంలో గోల్డీ బ్రార్ పరిచయమై నేర సామ్రాజ్యంలోకి అడుగుపెట్టాడు. కాలేజీ గ్యాంగ్ వార్‌లో తన స్నేహితురాలిని సజీవ దహనం చేయడం.. లారెన్స్‌లో తీవ్ర కసిని పెంచింది. రాజస్థాన్‌లో కృష్ణ జింకలను చంపిన కేసులో నిందితుడైన సల్మాన్‌ఖాన్‌ను హత్య చేసేందుకు ప్రణాళిక వేయడం ద్వారా లారెన్స్ వార్తల్లోకెక్కాడు. ఇతడి గ్యాంగ్ కార్యకలాపాలు పంజాబ్, ఢిల్లీ, హరియాణా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లకు విస్తరించాయి.

# నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

- హాజరవుతున్న సోనియా, రాహుల్, ఖర్గే
- నామినేషన్ కార్యక్రమానికి రేవంత్ రాక

**తిరువనంతపురం, అక్టోబర్22 :** కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం ఇచ్చాయి. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు కల్పెట్ట న్యూ బస్టాండ్ నుంచి రాహుల్, ప్రియాంక కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం12 గంటలకు ప్రియాంక నామినేషన్ వేస్తారు. ఐదేళ్లుగా పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రెండు చోట్ల గెలిచిన రాహుల్ గాంధీ వయనాడ్ నియోజకవర్గాన్ని వదులుకోవడం అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. గత వారంలో రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నికలను ఈసీ ప్రకటించింది. ఆ వెంటనే వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీని తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. నవంబర్ 13న వయనాడ్ లోక్‌సభకు ఎన్నిక జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి. కాగా, వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి పోటీగా నవ్య హరిదాస్‌ను బీజేపీ పోటీలోకి దింపింది. బీజేపీలో డైనమిక్ నేతగా నవ్య హరిదాస్‌కు పేరుంది. వృత్తిరీత్యా మెకానికల్ ఇంజనీర్ అయిన ఆమె 2007 బీటెక్ పూర్తి చేశారు. కోజికోడ్ కార్పొరేషన్



కౌన్సిలర్‌గా, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా నవ్యహరిదాస్ సేవలందించారు.ఇదిలావుంటే మంగళవారం ఢిల్లీలోని తన నివాసం నుంచి రాహుల్ సోదరిత ప్రియాంకతో కలసి వాయనాడ్ కు బయలుదేరారు. బుధవారం వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకాగాంధీ వాద్రా నామినేషన్ వేయనున్నారు. ఈ నేపథ్యంలో సోదరితో కలిసి రాహుల్‌గాంధీ వాయనాడ్‌కు బయలుదేరారు. రాత్రికి అక్కడే బస చేసి రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. తాను రాజీనామా చేసినా తాను ఇక్కడి ప్రజలకు దూరం కాబోనని, ఇక్కడి నుంచి తన సోదరిని బరిలో దించుతామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల కాంగ్రెస్ హైకమాండ్ ప్రియాంకాగాంధీని వాయనాడ్ లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించింది. ఇదిలావుంటే ప్రియాంక నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ సిఎం రేవంత రెడ్డి మంగళవారం సాయంత్రం కేరళకు బయలుదేరారు. బుధవారం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి ఆయన బుధవారం హైదరాబాద్ చేరుకుంటారు.

### సవాళ్ల సమయంలోనూ

## అభివృద్ధి బాట

- నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత్
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 :** ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. 'చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది' అని ఆర్థిక మంత్రి అన్నారు. యూన్గి÷డ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ఎ÷-లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

# కడప కలెక్టర్ శివశంక్‌కి సుప్రీంకోర్టులో చుక్కెదురు

### కేడర్ విభజనలో అన్యాయం జరిగిందన్న పిటిషన్ డిస్మిస్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 :** కడప కలెక్టర్ లోతేటి శివశంక్‌కి సుప్రీంకోర్టులో చుక్కె దురైంది. ఐఏఎస్ క్యాడర్ విభజనలో తనకు అన్యాయం జరిగిందని డీఓపీటీ ఇచ్చిన ఉత్తర్వులను శివశంకర్ సవాలు చేశారు. తనను తెలంగాణకు కేటాయి స్తూ కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. క్యాట్, హైకోర్టు తన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోకపో వడంతో సుప్రీంకోర్టును కడప కలెక్టర్ శివ శంకర్ ఆశ్రయించారు. శివశంకర్ పిటిషన్‌పై జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ బట్టి ధర్మాసనం విచారణ జరిపింది. వాదనల అనంతరం శివశంకర్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. క్యాట్, హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేడర్ డివిజన్ చేస్తూ డీఓపీటీ ఇచ్చిన ఆదేశాలకు అనుగు ణంగా నడుచుకోవాలని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.కాగా ... తమను ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగించాలని, ఇక్కడే విధులు నిర్వహిస్తామని ముగ్గురు ఐఏఎస్ అధికారులు సీఎం చంద్రబాబుకు విన్నవించారు. తెలంగాణలో రిపోర్టు చేయాలని కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం (డీవోపీటీ) ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో ఆరోగ్య శాఖ కమిషనర్ సీహెచ్ హరికిరణ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కె.సృజన, కడప జిల్లా కలెక్టర్ తోలేటి శివశంకర్ గతంలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యను విన్నవించారు. తమ సొంత రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని.. పోస్టింగ్ తీసుకునే సమయంలో తాత్కాలిక అడ్రస్ కింద హైదరాబాద్ చిరునామాలు ఇచ్చామని అన్నారు. కేవలం అడ్రస్‌లో మార్పు వల్ల తమను తెలంగాణకు కేటాయించారని తెలిపారు. స్థానికత కింద తమను ఇక్కడే కొనసాగించేలా చూడాలని కోరారు. వారి అభ్యర్థనపై సీఎం సానుకూలంగా స్పందించారు. డీవోపీటీ అధికారులతో మాట్లాడతానని, కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ అంశం గురించి తనకు ముందే ఎందుకు చెప్పలేదని చంద్రబాబు కలెక్టర్లను ప్రశ్నించినట్లు తెలిసింది. చెప్పిఉంటే కేంద్రంతో ఎప్పుడో మాట్లాడి ఉండేవాడినని అన్నట్లు సమాచారం. కాగా.. తెలంగాణలో రిపోర్టు చేయాలన్న డీవోపీటీ ఆదేశాలపై సుప్రీంకోర్టుకు కడప జిల్లా కలెక్టర్ తోలేటి శివశంకర్ వెళ్లిన విషయం తెలిసిందే.

# ప్రియుడి దాడిలో బ్రెయిన్ డెడ్

### చికిత్స పొందుతూ యువతి మృతి

**గుంటూరు, అక్టోబర్ 22 :** ప్రియుడి దాడిలో గాయపడి బ్రెయిన్‌డెడ్ అయిన యువతి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. గుంటూరు జిల్లా తెనాలి పట్టణం ఐతానగర్‌కు చెందిన యువతి సహానా (25)ని కొల్లిపర మండలం వల్లభాపురానికి చెందిన రౌడీషీటర్, ప్రియుడు ..నవీన్ కొట్టడం వల్లే ఆమె బ్రెయిన్‌డెడ్ అయినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. నిందితుడిని అరెస్టు చేసిన కొన్ని గంటలకే ఆమె కన్నుమూసింది. వివరాల్లోకి వెళితే.. శనివారం సాయంత్రం తన పుట్టిన రోజంటూ ఆమెను కారులో ఎక్కించుకుని వెళ్లిన నవీన్ గంటల వ్యవధిలోనే అపస్మారక స్థితిలో ఆమెను తెనాలిలోని ప్రైవేటు వైద్యశాలలో చేర్చి యువతి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి అక్కడి నుంచి పరారయ్యాడు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో ఆమె బ్రెయిన్‌డెడ్ అయిందంటూ కుటుంబసభ్యులు ఆదివారం ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన తెనాలి రెండో పట్టణ పోలీసులు నిందితుడు నవీన్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. నవీన్, సహానా చాలా కాలంగా స్నేహితులుగా ఉన్నారు. ఆమె తాను పని చేస్తున్న హియరింగ్ అండ్ స్పీచ్‌థెరపీ కేంద్రం నిర్వాహకుల వద్ద నుంచి కొంత నగదు అప్పుగా తీసుకుని నవీన్‌కు ఇచ్చింది. అతను సమయం గడుస్తున్నా ఆ మొత్తాన్ని తిరిగి ఇవ్వకపోవడం, ఇతర వ్యక్తిగత అంశాలపై ఇరువురి మధ్య మాటామాటా పెరిగిందని పోలీసులు విచారణలో తేలింది. ఈ క్రమంలోనే శనివారం కారులో గొడవ మొదలైన నేపథ్యంలో సహానాను అతను కొట్టడంతో ఆమె తల డోర్‌కు, డ్యాష్ బోర్డుకు తగలడం వల్ల గాయాలయ్యాయి. కొంత కాలం నుంచి తలనొప్పితో ఇబ్బంది పడుతున్న యువతి ఈ దెబ్బల వల్ల మరింత బాధకు గురై కేకలు వేయటంతో భయపడిన నవీన్ ఆమెను తెనాలిలోని ప్రైవేటు వైద్యశాలలో చేర్చి పరారయ్యాడు. బాధితురాలు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో కోమా దశలోనే ఉండి చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది.

# ఉక్రెయిన్ సమస్యకు త్వరగా పరిష్కారం

### పుతిన్‌తో భేటీలో మోడీ అభిప్రాయం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 :** బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశం కోసం రష్యాలోని కజాన్ నగరం వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదానికి వీలైనంత త్వరగా, శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తానని మోదీ పునరుద్ఘాటించారు. శాంతి పునరుద్ధరణకు సహకారం అందించేందుకు భారత్ సదా సంసిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రష్యా - ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ అంశంపై నేను నిరంతరం మీతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాను. నేను గతంలో చెప్పినట్టుగా సమస్యలను శాంతియుత విధానంలో పరిష్కరించుకోవాలని మేము భావిస్తున్నాం. శాంతి, స్థిరత్వం స్థాపనకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. మా ప్రయత్నాలన్నీ మానవీయతకే ప్రాధాన్యత ఇస్తాయి. రాబోయే కాలంలో కూడా సాధ్యమైన అన్ని సహకారాలు అందించడానికి భారత్ సిద్ధంగా ఉంది' అని అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోదీ చెప్పారు. కాగా బ్రిక్స్ సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ప్రస్తుతం కజాన్ సిటీలో ఉన్నారు. గత మూడు నెలల వ్యవధిలో తాను రెండవసారి రష్యాలో పర్యటించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగుపడతాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. 'మీ స్నేహానికి, సాదర స్వాగతానికి, ఆతిథ్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బ్రిక్స్ సదస్సు కోసం కజాన్ వంటి సుందరమైన నగరాన్ని సందర్శించే అవకాశం అవకాశం లభించడం పట్ల సంతోషంగా ఉంది. కజాన్ నగరంలో భారత కొత్త కాన్సులేట్ ప్రారంభం కావడంతో సంబంధాలు మరింత బలపేతం అవుతాయి' అని పుతిన్‌తో మోదీ అన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS





# రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

## రష్యాకు చేరుకున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల రష్యా పర్యటనకు బయల్దేరారు. రష్యాలోని కజాన్‌లో 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధాని బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, భద్రతపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇందులో పాల్గొంటారు. బ్రిక్స్‌కు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ బ్రిక్స్ సదస్సులో పలువురు నేతలను కలుసుకుంటానని చెప్పారాయన. పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరుగుతుందని మోదీ ట్వీట్‌లో తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అంతేకాకుండా విడివిడిగా కూడా పలువురు నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.. ఈ సమ్మిట్ లో యుద్ధం సహా పలు కీలక అంశాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, భద్రతపై చర్చించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రసంగంపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాని మోదీ నాలుగు నెలల్లో రష్యా పర్యటనకు వెళ్లడం ఇది రెండో సారి. ఈ ఏడాది జులైలో మోదీ రష్యాలో పర్యటించారు. యుక్రెయిన్‌పై రష్యా దాడి తరువాత మాస్కోలో ప్రధాని తొలిసారి పర్యటించారు. రష్యాలోని భారత సంతతి ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు కజాన్ వేదికగా జరిగే 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటున్నారు. 2006లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు బ్రిక్ గ్రూపును ప్రారంభించాయి. 2010లో దక్షిణాఫ్రికా చేరిన తరువాత అది బ్రిక్స్‌గా మారింది. ఈ ఏడాది జనవరిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు కూడా చేరాయి. దీంతో బ్రిక్స్ గ్రూపులో ఉన్న దేశాల సంఖ్య పదికి చేరింది.

# ఇసుకలో దళారీ రాజ్యం

- నిర్మాణాలపై ఇసుక ధరల ప్రభావం
- అడిగినంత ఇవ్వనిదే కదలని లారీలు
- రీచ్ నుంచి నగరానికి చేరే వరకు తడిసి మోపెడు



**కరీంనగర్, అక్టోబర్ 22 :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా.. తెలంగాణలో ఇసుక విధానంలో మార్పు రాలేదు. దోచుకున్నవాడికి దోచుకున్నంత అన్న చందంగా ఇసుకను ఎత్తి పోస్తున్నారు. రీచ్ మొదలు ఎత్తి అమ్మేనే వరకు వివిధ స్టేజీల్లో దళారులు దందాలు సాగిస్తున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో కొనుగోలు దారుపై భారం పెరుగుతోంది. నిర్మాణ రంగంపైనా ప్రభావం పడుతోంది. మరోవైపు ఇసుకరీచ్‌ల వద్ద కాంట్రాక్టర్‌లు లారీల నుంచి అధికంగా వసూలు చేస్తున్నారు. అక్కడ పనిచేసే పిఓలు సైతం ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో లారీకి ఇసుకను ఎత్తడానికి అదనంగా రూ.6 వేలు లారీల యజమానులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల ఇసుకను అధిక ధరకు అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక, సిమెంట్ ధరలతో నిర్మాణ ధరల్లో కూడా భారీ పెరుగుదల కనిపిస్తోంది. దీంతో రియల్ ఎస్టేట్ రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇసుకలో తలా ఓ చేయి వేసి దోచుకోవడంతో కొనుగోలు ధర రెట్టింపు అవుతోంది. ఇప్పటికే ఈ విషయమై టిజిఎండిసి అధికారులకు ఫిర్యాదు చేశామని వారు పేర్కొంటున్నారు. అయితే అక్రమాలపై ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇసుక రీచ్‌ల వద్ద జరిగే దోపిడీతో తాము ఇబ్బందులు పడుతున్నామని లారీల యజమానులు వాపోతున్నారు. దీంతోపాటు భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచి ర్యాలతో పాటు మరికొన్ని రీచ్‌ల్లో కాంట్రాక్టర్‌లు, పిఓలు ఎక్స్‌ట్రా బకెట్ పేరుతో ఒక్కో బకెట్‌కు రూ.2 వేలు తీసు కుంటున్నారని, ఇది వద్దంటే ఇసుకను లారీల్లో వేయడా నికి వారు ముందుకు రావడం లేదని లారీల యజమా నులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాములుగా 35 ట న్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ.14, 400లు చెల్లించి రీచ్‌ల వద్దకు వచ్చినప్పుడు లారీల్లోకి ఇసుకను ఎత్తడానికి సపరేట్‌గా రూ. 4వేలు, పట్టాదా రుడికి రూ.1,000లు, జేసిబితో ఇసుకను ఎత్తినందుకు రూ.500లు, సీరియల్ నెంబర్ రాసినందుకు రూ.100, కాంటకు రూ.100, వే బిల్లుకు రూ.100ను లారీల యజమానులు చెల్లిస్తున్నారు. వీటితో పాటు అదనంగా ప్రతి లారీలో రెండు నుంచి మూడు బకెట్‌ల ఇసుకను ఒక్కో బకెట్ ఇసుకకు రూ. 2 వేలు మూడు బకెట్‌లను రూ.6 వేలను కచ్చితంగా చెల్లిస్తేనే లారీలను ఆ రీచ్‌ల నుంచి కాంట్రాక్టర్ బయటకు పంపిస్తున్నారు. యితే కాంట్రాక్టర్‌లు, పిఓలు అదనపు బకెట్‌ల పేరుతో తమను వేధిస్తున్నారని దీనివల్ల ఆర్‌టిఓలు, పోలీసులు అధికలో డ్‌తో వెళ్లే తమ లారీలను సీజ్ చేస్తున్నారని లారీల యజమానులు వాపోతున్నారు. దీంతోపాటు ప్రతిరీచ్‌ల వద్ద పనిచేపే పిఓలు ప్రతిరోజులు లక్ష రూపాయల వరకు సంపాదిస్తున్నారని వారి చె ప్పి ం ది వినకుంటే స్థానికంగా తమ లారీలను తిరగనివ్వడం లేదని లారీల యజమా నులు వాపోతున్నారు. ఇప్పటికే పలు రీచ్‌ల వద్ద ఉన్న పిఓలపై టిజిఎండిసి ఫిర్యాదులు అందుతున్న చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. దళారీ వ్యవస్థను అరికట్టాలని కోరతున్నారు.

### అదనంగా రూ.6 నుంచి 10 వేలు..

భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలలో ఈ దందా అధికంగా జరుగుతుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక కోసం లారీల యజమానులు ఇసుక డిడిలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తారు. 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ. 14,400లు, 32 టన్నుల ఇసుకకు రూ.13,100లు, 26 టన్నుల ఇసుకకు రూ.11,500లను లారీల యజమా నులు చెల్లిస్తారు. అయితే ఇసుక డిడిలను కొనుగోలు చేసినప్పుడు ఏ రీచ్‌కు వెళ్లాలన్నది టిజిఎండిసి ఆ డిడిల్లో సూచిస్తుంది. ఆ డిడిలను తీసుకొని ఇసుక రీచ్‌ల వద్దకు లారీల యజమానులు వెళ్లినప్పుడు అక్కడ అదనంగా రూ.6 నుంచి రూ. 10 వేలు చెల్లిస్తేనే లారీల్లోకి ఇసుకను ఎత్తడం విశేషం. ఇలా అదనంగా డబ్బులను వసూళ్లు చేయడంతో ఒక్కో లారీ ఇసుకకు రీచ్‌ల నుంచి హైదరాబా ద్‌కు తీసుకురావడానికి డీజిల్‌తో కలిపి రూ.25 నుంచి రూ.30 వేలు ఖర్చు అవుతుందని దీనివల్ల ఎక్కువ ధరకు ఇసుకను అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇదంతా నిర్మాణ ఖర్చు పెరగడానికి కారణం అవుతోంది.



# 62వ ఏట అడుగిడిన హోంమంత్రి

## మోడీతో విడదీయరాని బంధం ఏర్పాటు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 :** బీజేపీ అపర చాణక్యుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా 60వ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు పలువురు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోడీ అమిత్ షా బంధం కారణంగా ప్రతి ఒక్కూ అభినందనలు తెలుపుతున్నారు. గుజరాత్‌కు చెందిన అమిత్ షా 1964 అక్టోబర్ 22న ముంబైలో జన్మించారు. అతను గుజరాతీ వ్యాపారి కుటుంబానికి చెందినవాడు. షా మెహసానాలో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత బయోకెమిస్ట్రీ చదవడానికి అహ్మదాబాద్ వచ్చాడు. షా ఇక్కడ నుండి బయోకెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేసాడు. అతని వ్యాపారంలో తన తండ్రికి కూడా సహాయం చేశాడు. అహ్మదాబాద్‌లోని సహకార బ్యాంకుల్లో స్టాక్ బ్రోకర్‌గా కూడా పనిచేశాడు. అది 1995, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను 121 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఈ విజయంలో పార్టీ కార్యదర్శి నరేంద్ర మోదీ అవిశ్రాంత కృషికి ప్రతిఫలం లభించింది. సీనియర్ నేత కేశుభాయ్ పటేల్ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి పదవికి మరో పోటీదారు శంకర్ సింగ్ వాఘేలా ఈ నిర్ణయం నచ్చలేదు. ఎమ్మెల్యేల నుంచి భారీ మద్దతు ఉన్నప్పటికీ సీఎం, ఉప ముఖ్యమంత్రి కాలేకపోయారు. వాఘేలా తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో బీజేపీ కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగింది. 1995లో నరేంద్రమోడీని గుజరాత్ నుంచి ఢిల్లీకి రీకాల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో, పార్టీ హైకమాండ్ నుండి చాలా మంది సహచరుల వరకు అందరూ నరేంద్ర మోడీని విడిచిపెట్టినప్పటికీ, ఒక వ్యక్తి ఎల్లప్పుడూ ఆయనతో ఉన్నారు.. అయనే అమిత్ షా. అక్కడి నుంచి వారి స్నేహం మరింతగా పెరిగింది. సోహ్రాబుద్దీన్ బూటకపు ఎన్‌కౌంటర్ ఆరోపణల కారణంగా 2010లో అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2010 జూలై 25న సీబీఐ అరెస్టు చేసింది. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. షా జైలుకు వెళ్ళిన తరువాత, మోదీ అతనిని జైలు నుండి బయటకు తీసుకురావడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో షా కుటుంబానికి మోదీ అండగా నిలిచారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా అమిత్ షా గుజరాత్‌లో అడుగుపెట్టకుండా నిషేధం విధించారు. అయితే ఈ కేసులో అమిత్ షాకు క్లీన్ చిట్ లభించింది. ఈ రెండు ఘటనలు మోదీ, షా మధ్య స్నేహం బంధం బలపడింది. అప్పటినుంచి మోడీ సిఎం కావ దంతో ఇక తిరుగులేకుండా పోయింది. ఇద్దరి మధ్య బంధం బలోపేతం అయ్యింది. గుజరాత్ నుంచి కేంద్రానికి ఇద్దరూ దిగుమతి అయ్యారు. మోడీతోపాటే కేబినేట్‌లో చోటు దక్కించుకున్నారు.



# సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు

- భయపెట్టేందుకే కొందరు నకిలీ ఇ-మెయిల్స్
- అప్రమత్తం అయిన పోలీసులు.. దుండగుల కోసం ఆరా

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 :** దేశవ్యాప్తంగా ఉన్న సీఆర్‌పీఎఫ్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. కేవలం భయపెట్టేందుకే కొందరు నకిలీ ఇ-మెయిల్‌ను పంపి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కొన్ని పాఠశాలల గదుల్లో పేలుడు పదార్థాలు ఉంచామని, ఉదయం 11 గంటల్లోపు అన్ని స్కూళ్లను ఖాళీ చేయాలని దుండగులు అందులో హెచ్చరించారు. ఇదిలా ఉంటే.. ఆదివారం ఉదయం ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో ఉన్న సీఆర్‌పీఎఫ్ పాఠశాల సమీపంలో భారీ పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. పేలుడు తీవ్రతకు ఆ ప్రాంతంలో దట్టమైన పొగ వ్యాపించింది. పాఠశాల గోడ కూలిపోవడంతోపాటు సమీపంలో ఉన్న దుకాణాలు, కార్లు దెబ్బతిన్నాయి. సమీపంలోని మట్టి, అక్కడ గుర్తించిన తెల్లని పౌడర్ నమూనాలనూ ల్యాబ్‌కు పంపించారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ) ఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టాయి. ఇక్కడ ఎన్ఎస్‌జీ రోబోలను మోహరించింది. ఇటీవలికాలంలో బాంబు బెదిరింపులు ఓ సమస్యగా మారాయి. గత కొద్దిరోజులుగా విమానయాన సంస్థలకు ఈ బూటకపు సందేశాలు ఎక్కువయ్యాయి. దాంతో విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇటు ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. విమానయాన భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. బెదిరింపులకు పాల్పడేవారిని జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు.



# సౌమ్యనాథ ఆలయం బహు ప్రాచుర్యం

- ఇక్కడి ఆలయం చేపపై అనేక కథనాలు
- కలియుగాంతానికి ఇదే ముఖ్యమని ప్రచారం

**రాజంపేట, అక్టోబర్ 22 :** యుగాంతం గురించి బ్రహ్మం గారు కాలజ్ఞానంలో తెలుపుతుంది. మరి కొన్ని పురాణాలూ యుగాంతం గురించి చెబుతూనే వచ్చాయి. ఐతే యుగంతాం గురించి సౌమ్యనాథ స్వామి ఆలయంలోని చేప కూడా చెబుతుంది. స్వామివారి ఆలయంలో అంతర్ భాగంలో పైన ఒక రాతిపై చేప ఆకారాన్ని శిల్పంగా చెక్కారు. అక్కడ మత్స్య ఆకారాన్ని చెక్కడానికి పెద్ద చరిత్ర ఉంది. అక్కడి వేద పండితులు చెప్పే విషయాల ప్రకారం భవిష్యత్తులో భారీ వరదలతో ఈ ఆలయంలో లోపలికి నీరు చేరుకుంటుందని, ఆ నీరు ఈ చేపని తాకిన వెంటనే ఆ చేపకి ప్రాణం వచ్చి నీటిలో ఈదుతుందని పురాణాలు చెబుతున్నాయని వేదపండితులు అంటున్నారు. అప్పుడు ఈ కలియుగం అంతం అవుతుందని స్థల పురాణం చెప్తోందని అంటున్నారు. ఇంతకీ చేపకు జీవం వస్తుందా కలియుగం అంతం అవుతుందా అనేది శాస్త్రీయం. ఇది ఏమైనా కలియుగ అంతంపై అనేక పురాణాలు ఉన్నాయి అందులో ఇది ఒకటి. ఇదంతా అటుంచితే అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలో సౌమ్యనాథస్వామి దేవాలయానికి బాగా ప్రాశస్త్యం ఉంది. 11వ శతాబ్దానికి చెందిన ఈ పురాతన దేవాలయం 10 ఎకరాల విస్తీర్ణం కలిగి 108 స్తంభాలతో నిర్మించబడింది. ఈ దేవాలయంలో 108 ప్రదక్షిణలు చేసి స్వామి వారిని మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుస్తాడని భక్తుల విశ్వాసం. సౌమ్యనాథ స్వామి ఆలయానికి విశేష చరిత్ర ఉంది. ఈ ఆలయం స్థానిక ఇతిహాసాలు మరియు ఈ ప్రాంతంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఆలయ వాస్తుకళకు ఆదరణ పొందిన చోళ రాజవంశ పాలనలో ఈ ఆలయం నిర్మించబడిందని నమ్ముతారు. శతాబ్దాలుగా ఈ ఆలయం విష్ణు భక్తులకు అతి ముఖ్యమైన ప్రదేశం. స్వామ్యనాథస్వామి ఆలయ నిర్మాణమే ఒక అద్భుతం సౌమ్యనాథుని గర్భగుడిలో ఎలాంటి దీపం లేకపోయినా మూలవిరాట్టు ఉదయం నుండి సాయంత్రం వరకు దేదీప్యమానంగా వెలుగొందే విధంగా ఆలయ నిర్మాణం జరగడం ఇక్కడ ప్రత్యేకత. ఆలయంలో కొన్ని శాసనాలపై సూర్య చంద్ర చిహ్నాలు ఉన్నాయి. ఆలయ కుడ్యాలపై మత్స్య, సింహ తదితర చిహ్నాలు ఉన్నాయి. ఆలయంలోని శిల్ప కలలకు ఎంతో పురాతన చరిత్ర దాగి ఉంది. అంతే కాదు కలియుగం అంతానికి చేపకు సంబంధం కూడా ఉందంటారు.

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
SPORTS
క్రీడలు

# టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో నేను ఆడాల్సింది..

## టీమిండియా వికెట్ కీపర్ సంజూ శాంసన్



టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో తాను ఆడాల్సిందని, చివరి నిమిషంలో తుది జట్టు నుంచి తనను తప్పించారని టీమిండియా వికెట్ కీపర్ సంజూ శాంసన్ తెలిపాడు. తుది జట్టు నుంచి తప్పించినందుకు కెప్టెన్ రోహిత్ శర్మ తనకు క్షమాపణలు చెప్పాడన్నాడు. తుది జట్టులో లేకపోవడంతో తాను కాస్త నిరాశకు గురయ్యానని, కానీ ఇలాంటి పరిస్థితులు గతంలో ఎన్నో ఎదుర్కొన్నానని సంజూ పేర్కొన్నాడు. టీ20 ప్రపంచకప్‌కు ఎంపికైన సంజూ.. ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడలేదు. రిషబ్ పంత్ జట్టులో ఉండడంతో అతడికి చోటు దక్కలేదు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో భారత్ గెలిచిన విషయం తెలిసిందే. స్పోర్ట్స్ జర్నలిస్ట్ విమల్ కుమార్ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంజూ శాంసన్ టీ20 ప్రపంచకప్ రోజులను గుర్తుచేసుకున్నాడు. 'టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో నాకు ఆడే అవకాశం వచ్చింది. ఫైనల్‌కు ముందు రోజు తుది జట్టులో ఉన్నావని, చెప్పి.. మ్యాచ్‌కు సిద్ధం కావాలన్నారు. నేను బాగా ప్రాక్టీస్ చేశా. కానీ టాస్‌కు 10 నిమిషాల ముందు జట్టులో ఏ మార్పులు లేవని చెప్పారు. నేను కాస్త నిరాశకు గురయ్యాను కానీ.. ఇలాంటి పరిస్థితులు గతంలో ఎన్నో ఎదుర్కొన్నా. వార్మప్‌ల సమయంలో రోహిత్ నన్ను పక్కకు తీసుకు వచ్చి తప్పించాడనికి గల కారణాన్ని వివరించే ప్రయత్నం చేశాడు' అని సంజూ తెలిపాడు. 'శాంసన్.. నీకు అర్థమైందా? అని రోహిత్ శర్మ నాతో అన్నాడు. ముందు మ్యాచ్ గెలవడంపై దృష్టి పెడదాం, మనం తర్వాత మాట్లాడుకోవచ్చు అని నేను అన్నాడు. నీ మనసులో నన్ను తిట్టుకుంటున్నావ్ కదా?, నువ్వు సంతోషంగా లేవనే విషయం నాకు అర్థమవుతుందని రోహిత్ నాతో అన్నాడు. "ఓ ప్లేయర్‌గా ప్రపంచకప్ ఫైనల్ ఆడాలని ఎవరికి ఉండదు, ఈ సమయంలో నువ్వు నాకు వివరించడం సంతోషంగా ఉంది. టాస్‌కు 10 నిమిషాల ముందు మ్యాచ్ ఆడని ఓ ఆటగాడితో మాట్లాడుతున్నావ్ అంటే నువ్వో గొప్ప లీడర్. నీలాంటి సారథితో ప్రపంచకప్ ఫైనల్ ఆడే అవకాశం దక్కకపోవడం బాధించే విషయం" అని నేను జవాబిచ్చాను. రోహిత్ స్థానంలో నేను ఉన్నా అలా మాట్లాడుండకపోయేవాడిని.

# 16 మంది ప్లేయర్లతో ఆస్ట్రేలియా పర్యటనకు టీమిండియా

ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్లే భారత ఎ జట్టును భారత క్రికెట్ బోర్డు ప్రకటించింది. రుతురాజ్ గైక్వాడ్‌కు కెప్టెన్సీ, అభిమన్యు ఈశ్వరన్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. వికెట్ కీపర్లుగా ఇషాన్ కిషన్, అభిషేక్ పోరెల్ ఎంపికయ్యారు. ఇషాన్ గత కొన్ని నెలల్లో రెడ్ బాల్ క్రికెట్‌లో మూడు సెంచరీలు సాధించాడు. అతను డిసెంబర్ 2023లో దక్షిణాఫ్రికా పర్యటన నుంచి తిరిగి వచ్చినప్పటి నుంచి బీసీసీఐ అతన్ని కనికరించడం లేదు. ఇప్పుడు దేశవాళీ క్రికెట్ ద్వారా మళ్లీ సీనియర్ జట్టు వైపు అడుగులు వేశాడు. గత కొంత కాలంగా దేశవాళీ క్రికెట్‌లో అద్భుతాలు సృష్టిస్తున్న ఆటగాళ్లందరికీ భారత్ ఎ జట్టులో చోటు దక్కింది. వీరిలో సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, రికీ భుయ్, బాబా ఇందర్‌జిత్, ముఖేష్ కుమార్, ఖలీల్ అహ్మద్, నవదీప్ సైనీ, యశ్ దయాల్, మానవ్ సుతార్, తనుష్ కొటియన్ పేర్లు ఉన్నాయి. ఇండియా ఎలో ఇద్దరు లెఫ్ట్ ఆర్మ్, టూ ఆర్మ్ పేసర్లు ఎంపికయ్యారు. సుతార్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలర్ కాగా, కోటియన్ ఆఫ్ స్పిన్నర్ ఎంపికయ్యారు. నితీష్ కుమార్ రెడ్డి ఫాస్ట్ ట్రాక్ చేస్తూనే సీమ్ బౌలింగ్ ఆల్ రౌండర్‌గా ఎంపికయ్యాడు. హార్దిక్ పాండ్యా వారసుడిగా ఆయన్ను పరిగణిస్తున్నారు. అయితే ఈ పర్యటనకు శ్రేయాస్ అయ్యర్ ఎంపిక కాలేదు. తాజాగా ముంబై తరపున సెంచరీ సాధించినా, సెలెక్టర్లు పట్టించుకోలేదు.

రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్ (వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, నితీష్ కుమార్ రెడ్డి, దేవదత్ పడిక్కల్, రికీ భుయ్, బాబా ఇందర్‌జీత్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), ముఖేష్ కుమార్, ఖలీల్ అహ్మద్ , యష్ దయాల్, మానవ్ సుతార్, తనుష్ కోటియన్.

### ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్..

ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఎ జట్టు రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌లు వరుసగా అక్టోబర్ 31, నవంబర్ 7 నుంచి మాకే, మెల్‌బోర్న్‌లలో జరుగుతాయి. ఆ తర్వాత, ఇండియా %ూ% ఆటగాళ్లు భారత సీనియర్ జట్టుతో వార్మప్ ఆడతారు. నవంబర్ 22న పెర్త్ టెస్టుకు ముందు ఈ మ్యాచ్ జరగనుంది.




## రెండో టెస్టుకు విలియమ్‌సన్ దూరం

### కీలక ప్రకటన చేసిన కివీస్

ముంబై: న్యూజిలాండ్ క్రికెటర్ కేన్ విలియమ్‌సన్ రెండో టెస్టు దూరం కానున్నాడు. పుణెలో జరిగే ఆ టెస్టుకు అతను అందుబాటులో ఉండడం లేదని కివీస్ యాజమాన్యం ప్రకటించింది. గాయం వల్ల అతను ఇప్పటికే ఫస్ట్ టెస్టులో ఆడలేదు. గజ్జల్లో నొప్పి వల్ల అతను ఫస్ట్ టెస్టుకు అందుబాటులో లేడు. అయితే ఇంకా ఆ నొప్పి తగ్గని కారణంగా.. అతను రెండో టెస్టుకు కూడా దూరం అవుతున్నట్లు కివీస్ క్రికెట్ ప్రకటించింది. టెస్టు వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా గత నెలలో శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్ సమయంలో కేన్ విలియమ్‌సన్ గాయపడ్డాడు. రిహాబిలిటేషన్‌లో విలియ-ఎమ్‌సన్ కోలుకుంటున్నాడని కోచ్ గ్యారీ స్టీడ్ తెలిపారు. గురువారం నుంచి జరిగే పుణె టెస్టుకు అతను అందుబాటులో ఉండడని, నవంబర్ ఒకటో తేదీ నుంచి ముంబైలో జరిగే మూడో టెస్టు అందుబాటులో ఉండేది డౌటే అని తెలిపాడు.




# దూకుడు ఇన్నింగ్స్‌తో అభిషేక్ అదరగొట్టాడు

పురుషుల టీ20 ఎమర్జింగ్ టీమ్ ఆసియా కప్ 2024 రెండో మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో యూఏఈపై విజయం సాధించింది. భారత ఓపెనర్ అభిషేక్ శర్మ తుఫాను బ్యాటింగ్, రసిక్ సలామ్ అద్భుత బౌలింగ్‌తో భారత్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో 107 పరుగులకే ఆలౌటైన యూఏఈ.. అనంతరం లక్ష్య చేధనలో భారత్ 10.5 ఓవర్లలో 108 పరుగుల విజయ లక్ష్యాన్ని చేధించింది. భారత్ బ్యాటింగ్‌లో టీమ్ఇండియా ఓపెనర్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ.. క్రీజులోకి వచ్చిన వెంటనే దూకుడు బ్యాటింగ్ చేశాడు. దీంతో.. అభిషేక్ శర్మ కేవలం 20 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. జట్టు త్వరగా గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అంతేకాకుండా.. జట్టు నెట్ రన్ రేట్ కూడా మెరుగుపడింది. దీంతో.. దూకుడు ఇన్నింగ్స్‌తో అభిషేక్ ఆండ్రీ రస్సెల్, ట్రావిస్ హెడ్ వంటి డేంజరస్ బ్యాటర్లను అధిగమించాడు. ఆండ్రీ రస్సెల్, ట్రావిస్ హెడ్ ఇద్దరూ ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్లు. అయితే అభిషేక్ శర్మ బ్యాటింగ్ చేసే విధానం, వారిద్దరి కంటే ప్రమాదకరంగా కనిపిస్తున్నాడు. యూఏఈపై ఈ ఇన్నింగ్స్ తర్వాత.. అభిషేక్ రస్సెల్, హెడ్ వంటి బ్యాట్స్‌మెన్‌లను అధిగమించాడు. తాజాగా.. అత్యధిక స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా అభిషేక్ నిలిచాడు. ఇప్పటివరకు అభిషేక్ 623 పరుగులు చేశాడు. ఇందులో అతని స్ట్రైక్ రేట్ 197.0 ఉంది. కాగా.. ఇప్పటివరకు 185.6 స్ట్రైక్ రేట్‌తో 1045 పరుగులు చేసిన ఆండ్రీ రస్సెల్ రెండవ స్థానానికి చేరుకున్నాడు. మూడో స్థానంలో ట్రావిస్ హెడ్ ఉన్నాడు. ఈ ఏడాది ఇప్పటి వరకు టీ20ల్లో 182.1 స్ట్రైక్ రేట్‌తో 1442 పరుగులు చేశాడు. ఫిన్ అలెన్ 177.1 స్ట్రైక్ రేట్‌తో 795 పరుగులు చేయగా.. జాక్ ఫ్రేజర్ 173.9 స్ట్రైక్ రేట్‌తో 668 పరుగులు చేశాడు.

# న్యూజిలాండ్ బౌలర్లకి తిప్పలే..

## రెండో టెస్టులో పంత్ ఆడటానికి లైన్ క్లియర్



న్యూజిలాండ్‌తో రెండో టెస్టు ముంగిట భారత్ జట్టుకి గుడ్‌న్యూస్ వచ్చింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో గత ఆదివారం ముగిసిన తొలి టెస్టులో గాయపడిన వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఫిట్‌నెస్ సాధించాడు. దాంతో అక్టోబరు 24 (గురువారం) నుంచి పుణెలో జరిగే రెండో టెస్టులో పంత్ ఆడటానికి లైన్ క్లియర్ అయ్యింది. బెంగళూరు టెస్టులో స్పిన్నర్ రవీంద్ర జడేజా విసిరిన ఓ బంతి అనూహ్యంగా బౌన్స్ అయ్యి వేగంగా వెళ్లి రిషబ్ పంత్ కాలికి తాకింది. ఆ ప్లేస్‌లోనే గత ఏడాది రిషబ్ పంత్‌కి సర్జరీ జరిగి ఉండటంతో.. బంతి తాకగానే నొప్పితో పంత్ మైదానంలోనే నొప్పితో విలవిలలాడిపోయాడు. భారత్ జట్టు ఫిజియో వచ్చి సపర్యల తర్వాత మైదానం నుంచి పంత్‌ను నెమ్మదిగా వెలుపలికి తీసుకెళ్లాడు. ఆ తర్వాత పంత్ కీపింగ్‌కి కూడా దూరమవగా.. అతని స్థానంలో ధృవ్ జురెల్ వికెట్ కీపర్‌గా రెండు ఇన్నింగ్స్‌ల్లో చేశాడు. బెంగళూరు టెస్టులో గాయపడిన రిషబ్ పంత్ పుణె టెస్టుకు ఫిట్‌గా ఉన్నాడనే వార్త వెలుగులోకి వచ్చింది. బెంగళూరు టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 20 పరుగులు చేసిన రిషబ్ పంత్.. రెండో ఇన్నింగ్స్‌లో 105 బంతుల్లో 99 పరుగులు చేశాడు. కానీ.. బ్యాటింగ్ సమయంలో పంత్ అంత సౌకర్యంగా క్రీజులో కదులుతూ కనిపించలేదు. సింగిల్స్, డబుల్స్ తీయడం కంటే ఫోర్లు, సిక్సర్లు కొట్టడంపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టాడు. ఆ ఇన్నింగ్స్‌లో పంత్ 9 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టాడు. అంటే.. అతను చేసిన 99 పరుగుల్లో 66 పరుగులు బౌండరీల రూపంలోనే వచ్చాయన్నమాట. పుణె టెస్టులో రిషబ్ పంత్ ఆడితే మరోసారి న్యూజిలాండ్ బౌలర్లకి చుక్కలు తప్పవు. ఇటీవల బంగ్లాదేశ్‌తో ముగిసిన టెస్టు సిరీస్‌లో సెంచరీ బాది ఫామ్ అందుకున్న పంత్.. పుణె టెస్టులోనూ కొనసాగిస్తే న్యూజిలాండ్ బౌలర్లకి తిప్పలే. భారత్, న్యూజిలాండ్ మధ్య పుణె వేదికగా గురువారం ఉదయం 9 గంటలకి మ్యాచ్ ప్రారంభంకానుంది. పంత్ ఫిట్‌నెస్ సాధించడంతో ధృవ్ జురెల్ మరోసారి రిజర్వ్ బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశం ఉంది.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


## లక్కీ భాస్కర్‌గా వస్తున్న దుల్కర్ సల్మాన్



దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీభాస్కర్'. అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దుల్కర్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన అనారోగ్యం వల్ల 'లక్కీభాస్కర్' షూట్‌లో జాప్యమైందన్నారు. సినిమాల మధ్య గ్యాప్ ఎక్కువ తీసుకోవడం నాకు నచ్చదు. ఈ ఏడాది మరో రెండు సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాల వల్ల ఒక సినిమా క్యాన్సిల్ అయింది. మరొకటి చివరి నిమిషంలో వర్క్‌వుట్ కాలేదు. నా అనారోగ్యం కారణంగా 'లక్కీభాస్కర్' షూటింగ్ కూడా ఆలస్యమైంది. ఈ టీమ్ అంతా నాకు ఎంతో సపోర్ట్ చేసింది. దర్శకనిర్మాతల దగ్గర నుంచి లైట్‌మెన్ వరకు అందరూ నన్ను జాగ్రత్తగా చూసుకున్నారు. 'షూటింగ్ ఆపేద్దాం.. ఇంటికి వెళ్లండి' అని చెప్పేవారు. కానీ, అంత పెద్ద భారీ సెట్ వేసి చిత్రీకరణ చేస్తున్నప్పుడు నా కోసం అది ఆగిపోకూడదు కదా.. అందుకే ఎంత నొప్పిగా ఉన్నా షూటింగ్‌లో పాల్గొన్నా' అని దుల్కర్ చెప్పారు. ఈ విషయంపై వెంకీ అట్లూరి మాట్లాడుతూ.. 'సాధారణంగా నటీనటులు 10 గంటలు పని చేయగలరు. కానీ, దుల్కర్ ఒక్కోరోజు 15 గంటల దాకా వర్క్ చేశారు. ఆయన బాధ చూసి మేము ఇబ్బంది పెడుతున్నామేమో అనిపించింది. షూటింగ్ కంటే ఆరోగ్యం ముఖ్యమని ఎన్నోసార్లు చెప్పాం. అయినా వినలేదు. సినిమాపై దుల్కర్‌కు ఉన్న అంకితభావం అలాంటిది. మేమంతా ఒకే కుటుంబంలా ఉంటాం' అని వివరించారు. 'లక్కీభాస్కర్' విషయానికొస్తే.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో డ్రామా థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. దుల్కర్ టైటిల్ రోల్‌లో కనిపించనుండగా.. మీనాక్షి చౌదరి , అయేషా ఖాన్ కీలకపాత్రల్లో నటించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ఈ చిత్రం విడుదల కానుంది. దీని గురించి నిర్మాత మాట్లాడుతూ.. బ్యాంకింగ్ నేపథ్యంలో కుటుంబ భావోద్వేగాలతో నడిచే ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందన్నారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.

# రంగస్థలం తరవాత అంతటి సినిమా

## పొట్టేల్ మేవీపై దర్శకుడు సందీప్ వంగా



రంగస్థలం చిత్రం తరవాత అంత మంచి కథతో వస్తున్న చిత్రం పొట్టేల్ అని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా అన్నారు. యువచంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో సాహిత్ మోత్కూరి రూపొందించిన సినిమా 'పొట్టేల్' ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను సోమవారం నిర్వహించారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న కథను తెరకెక్కిస్తున్నానంటూ సాహిత్ ఓ రోజు నాకు చెప్పాడు. అది వినగానే 'ఇది చిన్న కథ కాదు పెద్దది' అని అనిపించింది. సినిమా చూశా. నాకు నచ్చింది. ఇలా ఉంటుందని నేను ఊహించలేదు. అందరూ చక్కగా నటించారు. మీకూ నచ్చుతుందని భావిస్తున్నా. ఇటీవల యంగ్ డైరెక్టర్లు ఎవరూ ఇలా పూర్తిస్థాయి గ్రామీణ నేపథ్యంతో సినిమా చేయలేదనుకుంటున్నా. ఆ బ్యాక్‌డ్రాప్‌లో 'రంగస్థలం' తర్వాత నేను చూసిన సినిమా ఇదే. చిన్న సినిమాని ప్రోత్సహించండి అని సందీప్ రెడ్డి ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.ఇందులో నటించిన వారంతా గర్వపడే చిత్రమిది. మేమంతా కెరీర్ బెస్ట్ పెర్ఫామెన్స్ ఇచ్చాం. గొప్ప సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నటించినందుకు నాకంటే ఎక్కువగా మా అమ్మ గర్వంగా ఫీలవుతారు. హీరోయిన్లు మేకప్ వేసుకుని.. ఎప్పుడూ నవ్వుతూనే ఉంటున్నంత మాత్రాన వారికి హృదయం ఉండదు, ఫ్యామిలీ ఉండదని కాదు. మమ్మల్నీ గౌరవించండి అని నటి అనన్య నాగళ్ల పేర్కొన్నారు. తన కుమార్తెను చదివించాలనుకునే ఒక గొర్రెల కాపరి కథ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. ఫస్ట్ కథ విన్నా.. ఓ చిన్న కథ చేసుకున్నానని చెప్పిండు. కథ విన్న తర్వాత తెలిసింది చిన్న కథ కాదు.. పెద్దది.. సినిమా చూశాచాలా బాగా నచ్చింది. రెండు పాటలు చాలా బాగా నచ్చాయి. ట్రైలర్ కూడా బాగుంది. అజయ్ మాత్రం భయపెట్టించి వదిలి పెట్టారు. నేను సినిమా చూసిన అని చెప్పట్లేదు. ఇంత బాగా చేస్తారని నేను ఊహించలేదు. ఎందుకంటే చిన్న సినిమా అన్నడు.. నాకు పెద్ద బ్జడెట్ కనిపించింది. ఎట్ల తీస్తడో అనుకున్న. అతన్ని నమ్మిన నిర్మాత సేఫ్ అని.. పెద్ద మనసుతో చేసిన చూసిన సినిమా ఇది. చూసిన అని డబ్బా కొట్టడం కాదు.. అందరికీ బాగా నచ్చుతుంది. ఇప్పుడున్న యువ దర్శకుల్లో ఇలా గ్రామానికి వెళ్లి సినిమా తీయడం ఈ మధ్య కాలంలో నేను చూడలేదు. అక్టోబర్ 25న మీ ముందుకొస్తుంది.. అందరూ చిన్న సినిమాను ప్రోత్సహించండని విజ్ఞప్తి చేశాడు. ఈ మూవీలో అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



## 31న వస్తున్న కిరణ్ అబ్బవరం క... మూవీ

కిరణ్ అబ్బవరం కాంపౌండ్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ క . సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్నారు. 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం అక్టోబర్ 31న దీపావళి కానుకగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్ లాంచ్ చేయనున్నారు మేకర్స్. మిస్టరీ, థ్రిల్లింగ్, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో క ప్రపంచంలో మిమ్మల్ని ముంచెత్తడానికి అంతా సిద్ధంగా ఉంది.. అంటూ ట్రైలర్‌ను అక్టోబర్ 24న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. డార్క్ షేడ్స్‌లో ఎండిన చెట్ల మధ్యలో అనుమానాస్పద ఆకారం.. దానిపై గొడ్డలి లాంటి ఆయుధం నీడ కనిపిస్తున్న విజువల్స్ ట్రైలర్‌తోపాటు సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. టైం ట్రావెల్ స్టోరీ చుట్టూ తిరిగే క చిత్రం నుంచి విడుదలైన రషెస్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణెశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యా?మ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



2021లో నేహా రెండు ల్లో నటించింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌లో చిన్న పాత్రతోపాటు గల్లీ రౌడీలో ప్రధాన పాత్ర పోషించింది. 2022లోవచ్చిన డిజే టిల్లు ఈ అమ్మడు క్రేజ్ ను డబుల్ చేసింది. డిజే టిల్లు మంచి విజయాన్ని అందుకుంది. చేసింది తక్కువ లే అయినా మంచి క్రేజ్ తెచ్చుకుంది ముద్దుగుమ్మ నేహా శెట్టి. మోడలింగ్ లో కెరీర్ మొదలు పెట్టిన ఈ బ్యూటీ ఆతర్వాత మెల్లగా ల్లోకి వచ్చింది. మొదట్లో కన్నడ ల్లో నటించింది. ఆతర్వాత తెలుగులోకి వచ్చింది. నేహా శెట్టి కర్నాటకలోని మంగళూరులో పుట్టి బెంగళూరులో పెరిగింది. నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. ఇక 2018లో పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన మెహబూబా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. 2021లో నేహా రెండు ల్లో నటించింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌లో చిన్న పాత్రతోపాటు గల్లీ రౌడీలో ప్రధాన పాత్ర పోషించింది.

# నేహాకు ఆఫర్లు రావడం లేదా?

2022లోవచ్చిన డిజే టిల్లు ఈ అమ్మడు క్రేజ్ ను డబుల్ చేసింది. డిజే టిల్లు మంచి విజయాన్ని అందుకుంది. దాంతో నేహా క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ఈ లో తన నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది నేహా. డిజే టిల్లు తర్వాత ఈ అమ్మడికి వరుస ఆఫర్స్ వచ్చాయి. బెదురులంక 2012,రూల్స్ రంజన్,గ్యాంగ్స్ అఫ్ గోదావరి లు చేసింది. అలాగే టిల్లు స్క్వేర్ గెస్ట్ రోల్ లో కనిపించింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ అమ్మడికి ఆఫర్స్ కరువయ్యాయి. ప్రస్తుతం నేహా చేతిలో ఒక్క కూడా లేదు. కానీ సోషల్ మీడియా ద్వారా అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా కొన్ని ఫోటోలు వదిలింది ఈ అమ్మడు.